www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య


తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 77 | గురువారం | 09, జనవరి 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

## గ్రూప్-3 ప్రిలిమినరీ కీ విడుదల

- 12 వరకు అభ్యంతరాల స్వీకరణ
- మే 1 నుంచి కొత్త ఉద్యోగాలకు నోటిఫికేషన్లు
- టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం వెల్లడి



హైదరాబాద్,జనవరి8(వార్త వేదిక సూర్య): రాష్ట్రంలో 1,365 ఉద్యోగ ఖాళీలకు నిర్వహించిన గ్రూప్ -3 పరీక్ష ప్రిలిమినరీ కీని టీజీపీఎస్సీ విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 1,401 కేంద్రాల్లో గతేడాది నవంబర్ 17, 18 తేదీల్లో ఈ పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే. మొత్తం మూడు పేపర్లుగా నిర్వహించిన ఈ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా 5.36లక్షల మంది దరఖాస్తు చేసుకోగా.. 2,69,483 మంది మాత్రమే పరీక్షకు హాజరయ్యారు. గ్రూప్ 3 ప్రిలిమినరీ కీపై జనవరి 12 సాయంత్రం 5గంటల వరకు అభ్యంతరాలు స్వీకరించనున్నారు.

మిగతా 2లో..

## రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్సలు

- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కీలక ప్రకటన




న్యూఢిల్లీ,జనవరి 8 (వార్త వేదిక సూర్య): కేంద్ర రోడ్డు రవాణ శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కీలక పథకాన్ని ప్రకటించారు. రోడ్డు ప్రమాదానికి గురైన బాధితులకు నగదు రహిత చికిత్సను అందించేందుకు ప్రత్యేక పథకాన్ని అమలు చేయనున్నట్లు వెల్లడించారు. ఎవరైనా రోడ్డు ప్రమాదంలో గాయపడితే చికిత్సకు అయ్యే ఖర్చులో గరిష్ఠంగా రూ.1.50 లక్షలు ఈ పథకం ద్వారా ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. అయితే ఇది మొదటి ఏడు రోజుల చికిత్సకు అయ్యే బిల్లుకు మాత్రమే వర్తిస్తుందని పేర్కొన్నారు. ప్రమాద ఘటన జరిగిన 24 గంటల్లోగా పోలీసులకు సమాచారాన్ని

మిగతా 2లో..

## మహిళల శరీరంపై కామెంట్స్ చేస్తే అది లైంగిక వేధింపే..!

- కేరళ హైకోర్టు




కొచ్చి, జనవరి 8 (వార్త వేదిక సూర్య): మహిళల శరీరం నిర్మాణంపై ఎటువంటి వ్యాఖ్యలు చేసినా అది లైంగిక వేధింపు అవుతుందని కేరళ హైకోర్టు పేర్కొన్నది. జస్టిస్ ఏ బదరుద్దీన్ ఈ తీర్పును ఇచ్చారు. కేరళ విద్యుత్తు శాఖకు చెందిన ఓ మహిళా ఉద్యోగినిపై మరో ఉద్యోగి కామెంట్ చేశారు. దీంతో ఆమె లైంగిక వేధింపుల కేసు నమోదు చేసింది. ఆ కేసును కొట్టివేయాలని కోరుతూ ఆ ఉద్యోగి కోర్టును ఆశ్రయించాడు. 2013 నుంచి ఆ ఉద్యోగి చాలా అసభ్యకరమైన భాషను వాడారని, 2017లో అభ్యంత రకరమైన మెసేజ్‌లు, వాయిస్ కాల్స్

మిగతా 2లో..

## స్పేస్ నిర్మాణానికి ప్రధాని గ్రీన్ సిగ్నల్

- ఇస్రో కొత్త చీఫ్ వీ నారాయణన్



తిరువనంతపురం, (వార్త వేదిక సూర్య): ప్రముఖ రాకెట్ శాస్త్రవేత్త వీ నారాయణన్‌ను ఇస్రో చీఫ్‌గా నియమించిన విషయం తెలిసిందే. ఇస్రో చాలా విజయవంతమైన దశలో ఉన్నదని, చంద్రయాన్-4తో పాటు గగన్‌యాన్ మిషన్లు తమ ముందు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఇస్రో చైర్మెన్‌తో పాటు అంతరిక్ష శాఖ కార్యదర్శిగా నియమితుడైన సందర్భంగా వీ నారాయణన్ సంతోషం వ్యక్తం చేశారు.

మిగతా 2లో..







# మరణ మృదంగం..

### తిరుపతి వైకుంఠ ద్వార దర్శన టోకెన్ల జారీలో తొక్కిసలాట

## - ఆరుగురు మృతి



తిరుపతి,జనవరి8(వార్త వేదిక సూర్య): వైకుంఠ ద్వార సర్వదర్శన టోకెన్ల జారీలో అపశ్రుతి చోటు చేసుకుంది. టోకెన్ల జారీ కేంద్రాల వద్ద తోపులాట జరిగింది. తిరుపతిలోని మూడు ప్రాంతాల్లో భక్తుల మధ్య తోపులాట చోటు చేసుకోగా, శ్రీనివాసం వద్ద తమిళనాడు సేలంకు చెందిన భక్తురాలు మృతి చెందారు. బైరాగిపట్టెడ రామానాయుడు స్కూల్ వద్ద ఉన్న కేంద్రంలో జరిగిన తోపులాటలో నలుగురు అస్వస్థతకు గుర య్యారు. అస్వస్థతకు గురైన వారిని తిరుపతి రుయా ఆస్పత్రికి తర లించి చికిత్స అందిస్తు న్నారు. రుయా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ముగ్గురు మృతి చెందారు. స్విమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరో ఇద్దరు భక్తులు మృతి చెందారు.

మొత్తంగా తొక్కిసలాటలో ఆరుగురు మృతి చెందారు. అదే విధంగా సత్యనారా యణపురంలోని టోకెన్ల జారీ కేంద్రం వద్ద సైతం తోపులాట చోటు చేసుకుంది. మొత్తంగా అస్వస్థతకు గురై రుయా ఆస్పత్రిలో 20 మంది, స్విమ్స్‌లో 9 మంది చేరారు.

భక్తుల రద్దీతో టీటీడీ నిర్ణయంలో మార్పు: భక్తుల రద్దీతో టీటీడీ అధికారులు కీలక నిర్ణయం తీసుకు న్నారు. తక్షణమే టోకెన్ల జారీకి నిర్ణయించారు. భక్తులు భారీగా తరలిరావడంతో టోకెన్ల జారీ ప్రారంభించామని టీటీడీ ఈవో అన్నారు. భక్తుల రద్దీని అదుపు చేసేందుకు అధికారులు శ్రమిస్తున్నారు. అన్ని కేంద్రాల వద్దకు అదనపు బలగాలను తరలించారు.

### ఏర్పాట్లు సరిగా చేయలేదని భక్తుల ఆగ్రహం

కాగా వైకుంఠద్వార సర్వదర్శన టోకెన్ల కోసం భక్తులు రోడ్లపై గుమికూడకుండా

మిగతా 2లో..

# అభివృద్ధి ప్రదాతలకు అద్భుత నీరాజనం

- చంద్రబాబు లక్ష్యాలకు అండగా ఉంటా
- భుజంభుజం కలిపి అభివృద్ధి కోసం నడుస్తా
- ప్రజల ఆశలు,ఆశయాల సాధనకు మద్దతు ఇస్తా
- రూ.2.08 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- 2047 నాటికి 2.5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం
- విశాఖపట్టణం బహిరంగ సభలో ప్రధాని మోడీ వెల్లడి

విశాఖపట్నం, జనవరి8(వార్త వేదిక సూర్య): ముఖ్యమంత్రి చంద్రబాబు పెట్టుకున్న లక్ష్యాలకు తాము ఎప్పుడూ అండగా ఉంటామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రజల ఆశలు, ఆశయాల సాధనకు మద్దతుగా నిలుస్తామని మోదీ హామీ ఇచ్చారు.ఏపీలో రూ.2.08 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా విశాఖ ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. 'ఆంధ్ర ప్రదేశ్ ప్రజల ప్రేమ, అభిమానానికి కృతజ్ఞతలు. మీ ఆశీర్వాదంతో 60 ఏళ్ల తర్వాత తొలిసారి మేం మూడోసారి అధికారంలోకి వచ్చాం. రాష్ట్రానికి అన్ని రంగాల్లో మద్దతుగా నిలుస్తున్నాం. 2047 నాటికి 2.5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను లక్ష్యంగా పెట్టుకున్నారు.

మిగతా 2లో..



## నేడు ఒడిషా పర్యటనకు ప్రధాని మోడీ

విశాఖపట్నం,జనవరి8 (వార్త వేదిక సూర్య): ప్రధాని తర్వాత పర్యటనలో భాగంగా రెండోరోజు గురువారం ఉదయం 10 గంటలకు భువనేశ్వర్‌లో 18వ ప్రవాసీ భారతీయ దివస్ సదస్సును ప్రారంభించనున్నారు. గ్రీన్ ఎనర్జీ, సుస్థిర భవిష్యత్తును ప్రోత్సహించే ప్రయ త్నానికి మరో ముఖ్యమైన

మిగతా 2లో..

## త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు

- కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నాం
- జనవరి 26 నుంచి రైతు భరోసా
- వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి ఒక్కో కుటుంబానికి రూ.12వేలు
- పీఏసీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,జనవరి8(వార్త వేదిక సూర్య): అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం తెలిపాం. మన్మోహన్ సింగ్ కు భారత రత్న ఇవ్వాలని అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేశాం. మన్మోహన్ ప్రధానిగా ఉన్నప్పుడే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగింది. పాతబస్తీలో కొత్తగా నిర్మించిన ఫ్లైఓవర్‌కి మన్మోహన్ సింగ్ పేరు పెట్టాం. జనవరి 26 నుంచి రైతు భరోసా అందించ బోతున్నాం. వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి ఒక్కో కుటుంబానికి రూ.12 వేలు అందించబోతున్నాం. కొత్త రేషన్‌కార్డులు ఇవ్వ బోతున్నాం. మొదటి ఏడాదిలోనే

మిగతా 2లో..



## కేసులు సమస్యే కాదు



- ఫార్ములా కేసులో పైసా అవినీతి లేదు
- న్యాయం కోసం సుప్రీంలో నేను కొట్లాడుతా
- రైతు, ప్రజా సమస్యలపై పార్టీ శ్రేణులు కొట్లాడాలి
- బీఆర్‌ఎస్ డైరీ ఆవిష్కరణలో కెటిఆర్ పిలుపు

హైదరాబాద్,జనవరి8(వార్త వేదిక సూర్య): కేసులు అసలు సమస్యే కాదు. రైతు భరోసా విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ప్రజలకు వివరంగా చెప్పాలి. ఈ కేసుపై నేను పోరాడతాను. భారాస నేతలు కేసు గురించి ఆందోళన

మిగతా 2లో..

## కెటిఆర్‌కు హైకోర్టులో మరోమారు చుక్కెదురు

- లాయర్‌తో విచారణ కుదరదన్న ధర్మాసనం
- కనుచూపు మేరలో లాయర్ ఉండేలా అనుమతి
- ఎసిబి విచారణకు సహకరించాలని సూచన

హైదరాబాద్,జనవరి8(వార్త వేదిక సూర్య): బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు తెలంగాణ హైకోర్టులో చుక్కెదురయ్యింది. ఎసిబి విచారణలో లాయర్‌ను అనుమతించేది లేదని స్పష్టం చేసింది. అయితే లాయర్ కనుచూపు మేరలో ఉండేలా మాత్రం హైకోర్టు అనుమ తించింది. కేటీఆర్ వేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై బుధవారం మధ్యాహ్నం 4 గంటలకు ధర్మాసనం విచారణ చేపట్టింది. ఫార్ములా-ఈ కార్ రేస్ వ్యవహారంలో ఏసీబీ నమోదు చేసిన కేసు విచారణలో తనతోపాటు న్యాయవాది ఉండాలంటూ కేటీఆర్ కోరడాన్ని కోర్టు ఆక్షే పించింది. కేటీఆర్‌తోపాటు

మిగతా 2లో..



## ఫార్ములా ఈ కార్ రేసు కేసు ఏసీబీ దూకుడు

- నిధుల విడుదలపై అరవింద్ కుమార్‌కు ప్రశ్నలు
- ఇడి విచారణలో హెచ్‌ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎన్‌ఎల్ రెడ్డి

హైదరాబాద్,జనవరి8(వార్త వేదిక సూర్య): ఫార్ములా ఈ కార్ రేసు కేసు దర్యాప్తులో ఏసీబీ దూకుడు పెంచింది. ఈ కేసులో నోటీసులు అందుకున్న అప్పటి

మిగతా 2లో..

## వేడెక్కిన ఢిల్లీ ఎన్నికల ప్రచారం

- 25 లక్షల ఆరోగ్యబీమా ప్రకటించిన కాంగ్రెస్
- శీష్‌మహల్ విమర్శలపై ఆప్, బిజెపిల ఆందోళన



న్యూఢిల్లీ,జనవరి8 (వార్త వేదిక సూర్య): దేశ రాజధాని దిల్లీ ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన క్రమంలో కాంగ్రెస్ దిల్లీ వాసులకు హామీల వర్షం కురిపిస్తోంది. తాజాగా 'జీవన్ రక్ష యోజన' అనే పథకాన్ని కాంగ్రెస్ ప్రవేశపెట్టింది. ఈ పథకం ద్వారా ఒక్కో కుటుంబానికి రూ.25లక్షల ఆరోగ్యబీమా కల్పి స్తామని కాంగ్రెస్ హమీ ఇచ్చింది. కాంగ్రెస్ సీనియర్ నేత, రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గహ్లోత్ బుధవారం ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. రాజస్థాన్‌లో తాము అధికారంలో ఉన్నప్పుడు ఇదే

మిగతా 2లో..



## సీఎం రేవంత్‌తో పుల్లెల గోపీచంద్ భేటీ

- క్రీడాభివృద్ధికి సహకారం అందిస్తానని హామీ

హైదరాబాద్,జనవరి8(వార్త వేదిక సూర్య): సిఎం రేవంత్ రెడ్డిని ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. స్పోర్ట్‌పై రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని గోపీచంద్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. స్పోర్ట్ యూనివర్సిటీ, స్పోర్ట్ అకాడమీ ద్వారా క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడం శుభ పరిణామని గోపీచంద్ అభిప్రాయపడ్డారు. క్రీడాభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని గోపీచంద్ తెలిపారు.

## అమెరికాలో మరోమారు కార్చిచ్చు

- లాస్ ఏంజిల్స్‌లో వేల ఎకరాలు దగ్ధం
- సురక్షిత ప్రాంతాలకు 30వేలమంది తరలింపు

న్యూయార్క్,జనవరి8(వార్త వేదిక సూర్య): అమెరికాలో కుబేరులకు ఆవాసాలైన మూడు నగరాల్లో లాస్ ఏంజెలెస్ ఒకటి. ఇప్పుడు ఆ సిటీలోని అత్యంత ఖరీదైన ప్రదేశాన్ని కార్చిచ్చు చుట్టుముట్టింది. దీంతో వేలాది ఎకరాల్లోని విలాసవంతమైన ఇళ్లు అగ్నికి ఆహుతి

మిగతా 2లో..



మరిన్ని తాజా వార్తల కోసం స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# మరణ మృదంగం..

(మొదటి పేజీ తరువాయి)

సిబ్బంది పార్కులో ఉంచారు. పద్మావతి పార్కు నుంచి భక్తులను క్యూలైన్లలోకి వదిలారు. భక్తులను క్యూలైన్లలోకి వదిలే సమయంలో ఒక్కసారిగా తోపులాట చోటు చేసుకుంది. టోకెన్ల జారీ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయక పోవడంతో తోపులాట జరిగింది. టోకెన్ల జారీ కేంద్రాల వద్ద ఏర్పాట్లు సరిగా చేయలేదని భక్తుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విష్ణునివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద షెడ్లు వేసి భక్తులను ఉంచారు.

**సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి**

తిరుపతి తోపులాటలో భక్తుల మృతిపై సీఎం చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తిరుపతి ఘటన తీవ్రంగా కలిచివేసిందన్న సీఎం చంద్రబాబు, టీటీడీ అధికారులతో మాట్లాడి ఎప్పటికప్పుడు పరిస్థితి తెలుసుకుంటున్నారు. అస్వస్థతకు గురైన వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని, ఘటనాస్థలంలో సహాయ చర్యలు చేపట్టాలని అధికారులకు సీఎం ఆదేశించారు.

# గ్రూప్-3 ప్రిలిమినరీ కీ విడుదల

(మొదటి పేజీ తరువాయి)

ఇంగ్లిష్‌లోనే అభ్యంతరాలను తెలపాలని, అభ్యర్థులు లేవనెత్తిన అంశాలకు సంబంధించిన ఆధారాల కాపీలను ఆన్‌లైన్‌లో సబ్‌మిట్ చేయాలని సూచించారు. ఈ-మెయిల్, వ్యక్తిగతంగా వెళ్లి సమర్పించడాన్ని ఎట్టిపరిస్థితుల్లో అనుమతించబోమని స్పష్టంచేశారు. ఇదిలావుంటే మే1 నుంచి కొత్త ఉద్యోగాలకు నోటిఫికేషన్లు విడుదల చేస్తామని టీజీపీఎస్సీ వెల్లడించింది. మార్చి 31లోగా ఉద్యోగ ఖాళీల వివరాలను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినట్లు పేర్కొంది. ఖాళీల ప్రకారం నోటిఫికేషన్ల జారీపై ఏప్రిల్‌లో కసరత్తు చేస్తామని తెలిపింది. కొత్త నోటిఫికేషన్లు ఇచ్చి 6-8 నెలల్లో భర్తీ ప్రక్రియను పూర్తి చేస్తామని కమిషన్ ప్రకటించింది. గురువారం గ్రూప్-3 'కీ' విడుదల చేయనుంది. రెండ్రోజుల్లో గ్రూప్-2 'కీ' విడుదల చేయనున్నట్టు టీజీపీఎస్సీ తెలిపింది. షెడ్యూల్ ప్రకారం ఫలితాలు వచ్చేలా పనిచేస్తున్నామని టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం తెలిపారు. ఈనెల 11, 12 తేదీల్లో బెంగళూరులో పబ్లిక్ సర్వీస్ కమిషన్ల సదస్సుఉంటుందని, ఉద్యోగపరీక్షల విధానాలపై సదస్సులో చర్చించనున్నట్టు చెప్పారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్సలు

(మొదటి పేజీ తరువాయి)

అందిస్తేనే ఈ స్కీం ద్వారా నగదు రహిత చికిత్సను పొందొచ్చని గడ్కరీ స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ పథకాన్ని పైలట్ ప్రాజెక్ట్ కింద పలు రాష్ట్రాల్లో అమలు చేస్తున్నట్లు చెప్పారు. 2025 మార్చి నాటికి దేశవ్యాప్తంగా ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా హిట్ అండ్ రన్ కేసుల్లో చనిపోయిన వారి కుటుంబాలకు రూ.2 లక్షలు చొప్పున ఎక్స్‌గ్రేషియాను అందిస్తామని గడ్కరీ తెలిపారు. పలు రాష్ట్రాల రవాణా శాఖ మంత్రులతో కేంద్ర మంత్రి గడ్కరీ మంగళవారం సమావేశమయ్యారు. సమావేశం అనంతరం ఢిల్లీలోని భారత్ మండపంలో మీడియాతో మాట్లాడారు. రోడ్డు ప్రమాదాలకే తమ మొదటి ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. 2024లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 1.8 లక్షల మంది చనిపోయారని.. అందులో 30 వేల మంది హెల్మెట్ పెట్టుకోకపోవడం వల్లే మరణించినట్లు తెలిపారు. మృతుల్లో 66 శాతం మంది 18 నుంచి 34 ఏండ్ల మధ్య వయస్సుగల వారే ఉండటం బాధాకర విషయమన్నారు. ఇక స్కూళ్లు, కాలేజీల్లో ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ల తప్పుల వల్ల 10,000 మంది పిల్లలు చనిపోయారని గడ్కరీ వివరించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని వ్యక్తులు వాహనాలు నడపడం వల్ల మూడు వేల మంది మరణించినట్లు తెలిపారు.

## మహిళల శరీరంపై కామెంట్స్ చేస్తే అది లైంగిక వేధింపే..!

(మొదటి పేజీ తరువాయి)

చేసేవాడని ఆమె ఆరోపించింది. విద్యుత్తు శాఖకు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేకుండాపోయిందన్నారు. మహిళా ఉద్యోగి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఐపీసీలోని సెక్షన్ 354ఏ(లైంగిక వేధింపులు), 509(మహిళను కించపరచడం), సెక్షన్120(ఓ) కింద కేసు బుక్ చేశారు. కేరళ పోలీసు చట్టంలోని సెక్షన్ 120(ఓ) కింద కూడా ఆ ఉద్యోగి లైంగిక వేధింపులకు పాల్పడినట్లు కోర్టు పేర్కొన్నది. అయితే కేవలం శరీర శౌష్టవం బాగుందని కామెంట్ చేసినంత మాత్రానా.. తనపై లైంగిక వేధింపుల కేసు నమోదు చేశారని, ఆకేసును కొట్టివేయాలని విద్యుత్తు శాఖ ఉద్యోగి కోర్టును ఆశ్రయించారు. కాల్స్, మెసేజ్‌లతో నిందిత వ్యక్తి లైంగిక వేధింపుల కామెంట్స్ చేసినట్లు మహిళా ఉద్యోగి ఆరోపించింది. అయితే ఐపీసీలోని సెక్షన్ 354ఏ, 509తో పాటు సెక్షన్ 120 కేరళ పోలీసు చట్టం ప్రకారం నిందితుడిపై తగిన ఆధారాలు ఉన్నట్లు హైకోర్టు తెలిపింది.

# స్పేస్ నిర్మాణానికి ప్రధాని గ్రీన్ సిగ్నల్

(మొదటి పేజీ తరువాయి)

ఎంతో మంది గొప్ప శాస్త్రవేత్తల నాయకత్వంలో సంస్థ కీర్తిగాంచిందని, అలాంటి సంస్థలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇస్రో చాలా గొప్ప సంస్థ అని, గతంలో అనేక మంది గొప్ప నేతలు దీన్ని నడిపించారని, ఈ సంస్థలో భాగస్వామ్యం కావడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఓ ప్రశ్నకు బదులిస్తూ.. తన నియామకం గురించి తొలుత ప్రధాన మంత్రి కార్యాలయం నుంచి ఫోన్ వచ్చినట్లు వీ నారాయణన్ చెప్పారు. ప్రధానియే అన్నీ డిసైడ్ చేస్తున్నారని, పీఎంవో తనను కాంటాక్ట్ అయ్యిందని, ప్రస్తుతం ఇస్రో చైర్మెన్ ఎస్ సోమనాథ్ కూడా తనకు ఫోన్ కాల్ చేశారని, కొత్త అపాయింట్మెంట్ గురించి చెప్పినట్లు ఆయన వెల్లడించారు. త్వరలో చేపట్టబోయే ఇస్రో ప్రాజెక్టుల గురించి మాట్లాడుతూ.. ఇస్రో చాలా కీలకమైన మిషన్లను చేపడుతున్నదని, ప్రస్తుతం ఇస్రో విజయవంతమైన దశలో వెళ్తోందన్నారు. చేపట్టబోయే ప్రాజెక్టుల గురించి వివరిస్తూ.. స్పేడెక్స్ మిషన్‌ను డిసెంబర్ 30వ తేదీన చేపట్టామని, జనవరి 9వ తేదీన స్పేడెక్స్ శాటిలైట్ల డాకింగ్ జరగనున్నట్లు ఆయన తెలిపారు. గగన్‌యాన్ కూడా ఇస్రో ముందున్న అతిపెద్ద ప్రోగ్రామ్ అని పేర్కొన్నారు. క్రూ లేకుండా మాడ్యూల్‌ను ప్రయోగించే దాని కోసం ఇస్రోలో పనులు జరుగుతున్నాయన్నారు. జీఎస్ఎల్వీ ద్వారా ఎన్వీఎస్ 02 నావిగేషన్ శాటిలైట్ను పంపేందుకు శ్రీహరికోటలో వర్క్ జరుగుతోందన్నారు. ఇస్రో మాక్ 3 వెహికిల్ ద్వారా అమెరికాకు చెందిన కమర్షియల్ శాటిలైట్‌ను కూడా ప్రయోగించనున్నారు. గగన్‌యాన్ రాకెట్ అసెంబ్లింగ్‌కు చెందిన పనులు కూడా శ్రీహరికోట్లో ప్రోగ్రెస్ అవుతున్నాయి. చంద్రయాన్3 ద్వారా చంద్రుడి దక్షిణ ధ్రువంపై ల్యాండ్ అయిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు. చంద్రయాన్ 4 ద్వారా ఆ ప్రదేశంలో చంద్రుడిపై ల్యాండ్ అయి, శ్యాంపిళ్లు సేకరించిన తర్వాత మళ్లీ తిరిగి వచ్చే రీతిలో పనులు జరుగుతున్నాయన్నారు. భారత స్పేస్ స్టేషన్‌ని సెటప్ చేసేందుకు ప్లాన్ జరుగుతోందన్నారు. స్పేస్ స్టేషన్ నిర్మాణం కోసం ప్రధాని మోదీ అనుమతి కూడా తమకు దక్కిందన్నారు. స్పేస్ స్టేషన్‌కు అయిదు మాడ్యూళ్లు ఉంటాయని, 2028లో స్పేస్ స్టేషన్‌కు తొలి మాడ్యూల్‌ను లాంచ్ చేసే రీతిలో అనుమతి దక్కిందన్నారు.

# త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి)

55143 ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలు భర్తీ చేశాం. రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశాం. ఏడాదిలో రూ.54వేల కోట్లు రైతుల సంక్షేమం కోసం ఖర్చు చేశాం. రూ.500 లకే సిలిండర్ ఇస్తున్నాం. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నాం.

ఇప్పటి వరకు 4000 కోట్లు ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించింది. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించ బోతున్నాం. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి.

# అమెరికాలో మరోమారు కార్చిచ్చు

(మొదటి పేజీ తరువాయి)

అవుతున్నాయి. ఇక్కడ సంపన్నవర్గాలు నివసించే ది పాలిసాడ్స్ ప్రాంతంలో కార్చిచ్చు చెలరేగింది. దాదాపు 3000 ఎకరాలు దగ్ధమయ్యాయి. దీంతో 30,000 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. చాలామంది తమ సామగ్రి, వాహనాలను అక్కడే వదిలేసి ప్రాణాలు కాపాడుకోవడానికి తరలివెళ్లారు. వీధుల్లో పొగ కమ్మేసింది. మరోవైపు ఒక్కసారిగా ప్రజలు రోడ్ల పైకి రావడంతో చాలాచోట్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఇక్కడ కొండలపై ఉన్న రహదారులు ఇరుగ్గా ఉంటాయి. దీనికితోడు గాలులు ఎక్కువగా వీయడంతో మంటలు తొందరగా వ్యాపిస్తున్నాయి. రాత్రి వేళల్లో ఇక్కడ గంటకు 100 మైళ్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. కాలిఫోర్నియా గవర్నర్ గవిన్ న్యూసమ్ స్పందిస్తూ.. 'చాలా నిర్మాణాలు కాలిపోయాయి. మరికొన్నిచోట్ల కూడా కార్చిచ్చులు పుట్టొచ్చని అగ్నిమాపక శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు' అని తెలిపారు. ఇప్పటివరకు మొత్తం 13,000 నిర్మాణాలకు కార్చిచ్చు ముప్పున్నట్లు లాస్ ఏంజెలెస్ అగ్నిమాక అధికారి క్రిస్టిన్ క్రాలీ చెప్పారు. బెవర్లీ హిల్స్, హాలీవుడ్ హిల్స్, మలిబు, శాన్‌ఫెర్నాండో ప్రాంతాలకు కార్చిచ్చు వ్యాపించే ప్రమాదం ఉన్నట్లు అనుమానిస్తున్నారు. ఇప్పటికే ఇక్కడి ÷ర్ అలర్ట్ లెవల్స్‌ను పెంచారు. దాదాపు 62,000 మంది ప్రజలు కొన్ని గంటలుగా విద్యుత్తు లేక ఇబ్బందిపడుతున్నారు. ఇక్కడ మంటలను ఆర్పడానికి విమానాలు, హెలికాప్టర్లు, బుల్డోజర్లను అధికారులు రప్పించారు. హాలీవుడ్ స్టార్లు టామ్ హాంక్స్, రీస్ విథర్స్పూన్, స్పెన్సర్ ప్రాట్, హెడీ మోంటాగ్ వంటి నటుల ఇళ్లు అగ్నికి ఆహుతైనట్లు తెలుస్తోంది. మరికొందరి ఇళ్లు కూడా అగ్నికీలలకు సమీపంలో ఉన్నట్లు తెలుస్తోంది. అధ్యక్షుడు జోబైడెన్ ఇక్కడి కార్చిచ్చుపై స్పందించారు. తరచూ అప్‌డేట్లు తెలుసుకొంటున్నట్లు వెల్లడించారు. అక్కడి ప్రజలకు అవసరమైన అన్నిరకాల సాయాలను శ్వేతసౌధం చేస్తుందన్నారు. స్థానిక అధికారులతో తన బృందం టచ్‌లో ఉన్నట్లు వెల్లడించారు. ఇప్పటికే ÷ర్ మేనేజ్‌మెంట్ అసిస్టెంట్ గ్రాంట్‌ను విడుదల చేసినట్లు పేర్కొన్నారు. అక్కడి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. స్థానిక అధికారుల సూచనలు పాటించాలని కోరారు.

# అభివృద్ధి ప్రదాతలకు అద్భుత నీరాజనం

(మొదటి పేజీ తరువాయి)

ఈ రాష్ట్రంతో భుజం భుజం కలిపి నడుస్తాం. ఇవాళ తలపెట్టిన ప్రాజెక్టులు రాష్ట్ర వికాసానికి తోడ్పడతాయని మోడీ అన్నారు ఐటీ, టెక్నాలజీకి ఆంధ్రప్రదేశ్ ప్రధాన కేంద్రం కానుంది. ఈ ప్రాజెక్టులు రాష్ట్ర అభివృద్ధిని సరికొత్త శిఖరాలకు చేరుస్తాయి. 2030లోగా 5 మిలియన్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి మా లక్ష్యం. దేశంలో 2 గ్రీన్ హైడ్రోజన్ హబ్‌లు వస్తుంటే.. దానిలో ఒకటి విశాఖకు కేటాయించాం. గ్రీన్ హైడ్రోజన్ హబ్ ద్వారా ఎంతో మందికి ఉపాధి లభిస్తుందని భరోసా ఇచ్చారు. 'నక్కపల్లిలో బల్క్‌డ్రగ్ పార్కుకు శంకుస్థాపన చేశాం. కేవలం 3 రాష్ట్రాల్లోనే ఇలాంటి పార్కులు వస్తున్నాయి. చెన్నై-బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌లో క్రిస్ సిటీ భాగం అవుతుంది. ఇప్పటికే శ్రీసిటీ ద్వారా ఏపీలో తయారీరంగం ఊపందుకుంది. దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు పునాదిరాయి వేశాం. రాష్ట్ర అభివృద్ధిలో రైల్వే జోన్ కీలకం కానుంది. రైల్వే జోన్ ద్వారా రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరుతుంది. రైల్వే జోన్ వల్ల వ్యవసాయ, పర్యాటక రంగాలు ఊపందుకుంటాయి. రాష్ట్రంలో ఇప్పటికే 7 వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. అమృత్ భారత్ కింద ఏపీలోని 70కి పైగా రైల్వేస్టేషన్లు ఆధునికీకరణ చేపట్టాం' అని ప్రధాని మోడీ వివరించారు. మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోదీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా ఆంధప్రదేశ్‌లో పర్యటించారు. ఈ క్రమంలో నేడు విశాఖపట్నంలో రూ.2.08 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ నేపథ్యంలో మాట్లాడిన ప్రధాని తన అభిమానాన్ని చూపించే అవకాశం ఇప్పుడు వచ్చిందని పేర్కొన్నారు. తెలుగులో ప్రసంగం మొదలు పెట్టిన ప్రధాని మోదీ.. ఆంధ్ర ప్రజల ప్రేమ, అభిమానానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఐదేళ్ల తర్వాత ఏపీలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని.. చంద్రబాబు స్పీచ్‌తో సిక్సర్ కొట్టారని పేర్కొన్నారు. 60 ఏళ్ల తర్వాత దేశంలో మూడోసారి ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని మోదీ గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో చంద్రబాబు లక్ష్యాలకు మేం ఎప్పుడూ అండగా ఉంటామని ప్రధాని అన్నారు. ఏపీ ప్రజల ఆశలు, ఆశయాలకు మద్దతుగా నిలుస్తామని చెప్పారు. ఏపీకి అన్ని రంగాల్లో మద్దతుగా నిలుస్తున్నామని, ఏపీతో భుజం భుజం కలిపి నడుస్తామని మోదీ పేర్కొన్నారు. ఇవాళ తలపెట్టిన ప్రాజెక్టులు రాష్ట్ర వికాసానికి తోడ్పడతాయని ప్రధాని వెల్లడించారు. దీంతోపాటు ఐటీ, టెక్నాలజీకి ఏపీ ప్రధాన కేంద్రం కానుందని ప్రధాని మోదీ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టులు ఏపీ అభివృద్ధిని సరికొత్త శిఖరాలకు చేరుస్తాయని ప్రధాని మోదీ అన్నారు.

2030లోగా 5 మిలియన్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయడమే మా లక్ష్యమని ప్రధాని తెలిపారు. నవయుగ పట్టణీకరణకు ఏపీ సాక్ష్యంగా మారబోతోందని ఈ సందర్భంగా మోదీ చెప్పారు. విశాఖ ప్రత్యేక రైల్వే జోన్ డిమాండ్ చాలా కాలంగా ఉందని, చిరకాల కోరిక ఈరోజు నెరవేరిం దన్నారు. రైల్వే జోన్ రాకతో వ్యవసాయంతోపాటు అనేక వ్యాపా రాలు కూడా అభివృద్ధి చెందుతాయన్నారు. ఏపీ అభివృద్ధి మా విజన్ అని మరోసారి గుర్తు చేశారు ప్రధాని మోదీ. 'దేశంలో రెండు గ్రీన్ హైడ్రోజన్ హబ్‌లు వస్తుంటే.. అందులో ఒకటి విశాఖకు కేటాయించాం. గ్రీన్ హైడ్రోజన్ హబ్ ద్వారా ఎంతోమందికి ఉపాధి లభిస్తుంది. నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్క్‌కు శంకుస్థాపన చేశాం. 3 రాష్ట్రాల్లోనే ఇలాంటి బల్క్ డ్రగ్ పార్కులు వస్తున్నాయి. చెన్నై-బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌లో క్రిస్ సిటీ భాగం అవుతుంది. ఇప్పటికే శ్రీసిటీ ద్వారా ఏపీలో తయారీరంగం ఊపందుకుంది. దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు పునాదిరాయి వేశాం. రాష్ట్ర అభివృద్ధిలో రైల్వే జోన్ కీలకం కానుంది. రైల్వే జోన్ ద్వారా రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరుతుంది. రైల్వేజోన్ వల్ల వ్యవసాయ, పర్యాటక రంగాలు ఊపందు కుంటాయని ప్రధాని మోదీ అన్నారు. ప్రధాని మోడీ అంతకుముందు విశాఖలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. దీనికి భారీగా జనం హాజరై మోడీకి అభివాదం తెలిపారు. బహిరంగ సభలో ప్రధాన ప్రసంగాన్ని తెలుగులో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అనువాదం చేసి అందించారు.

## నేడు ఒడిషా పర్యటనకు ప్రధాని మోడీ

(మొదటి పేజీ తరువాయి)

ముందడుగు వేయనున్నారు. ప్రవాసీ భారతీయ దివస్ అనేది భారత ప్రభుత్వం ఫ్లాగ్‌షిప్ ఈవెంట్. ఇది విదేశీయులు, భారతీయులతో కనెక్ట్ అవ్వడానికి, ఒకరితో ఒకరు పరస్పరం సంభాషించడానికి ఒక ముఖ్యమైన వేదికగా నిలుస్తుంది. ఒడిశా ప్రభుత్వ భాగస్వామ్యంతో 18వ ప్రవాసీ భారతీయ దివస్ కాన్ఫరెన్స్ భువనేశ్వర్‌లో జనవరి 8 నుంచి 10, వరకు జరుగుతోంది. ఈ ప్రవాసీ భారతీయ దివస్ కాన్ఫరెన్స్ థీమ్ 'అభివృద్ధి చెందిన భారతదేశానికి విదేశీ భారతీయుల సహకారం' అవసరం. కాన్ఫరెన్స్‌కు హాజరయ్యేందుకు 50కి పైగా వివిధ దేశాల నుంచి పెద్ద సంఖ్యలో ఎన్ఆర్ఐలు హాజరవుతున్నారు.

# కేసులు సమస్యే కాదు

(మొదటి పేజీ తరువాయి)

చెందాల్సిన అవసరం లేదు. నేను తప్పు చేయలేదు.. ఎవరికీ భయపడను'అని పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో భారాస డైరీని ఆ కేటీఆర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలు, నేతలు హాజరయ్యారు. అనంతరం పార్టీ నేతలను ఉద్దేశించి కేటీఆర్ మాట్లాడారు. ఫార్ములా ఈరేసు కేసు గురించి నేను చూసుకుంటాను. ఏసీబీ కేసు పెద్ద విషయం కాదు. నా కేసుల గురించి ఆందోళన, ఇబ్బంది లేదు' అని అన్నారు. సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేస్తానని తెలిపారు. ఈ రేసులో ఒక్క పైసా కూడా అవినీతి జరగలేదని వెల్లడించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు రైతు, ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని పిలుపు నిచ్చారు. 2025లో బీఆర్ఎస్‌కు కొత్త కమిటీలు పూర్తి చేస్తామన్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి కమిటీలు నియమిస్తామన్నారు. ఈఏడాది పార్టీ అధ్యక్షుడిని ఎన్నుకుంటామని తెలిపారు. జిల్లాల్లోనే పార్టీ క్యాడర్‌కు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. తెలంగాణ ప్రయోజనాల కోసం బీఆర్ఎస్‌ను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రైతన్నకు జరుగుతోన్న మోసాన్ని ప్రజలకు వివరించాలని.. మొత్తంగా 30 శాతం రుణమాఫీ మాత్రమే జరిగిందని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ '2001లో కేసీఆర్ పార్టీ పెట్టిన నాడు ఉన్న ఇబ్బందులతో పోల్చితే ఇప్పుడు ఉన్నవి పెద్దవి కాదు. ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ బిడ్డగా, ఆయన తయారు చేసిన సైనికుడిగా నేను ఎంతో ధైర్యంగా ఉంటా. తెలంగాణలో 90 లక్షల మంది మహిళలకు నెలకు రూ. 2,500 ఇస్తున్నట్లు ఢిల్లీ కాంగ్రెస్ నేతలు అబద్ధాలు చెబుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ.. ఆనాడు డైరీ ఆవిష్కరణలు ఉద్యమ కేంద్రాలుగా ఉండేవని... నేటి డైరీ ఆవిష్కరణ తిరిగి బీఆర్ఎస్‌ను అధికారంలోకి వచ్చేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. రేవంత్ రెడ్డి సంవత్సర కాలంగా చేసింది ఎగవేతలు, కేసులే అని వ్యాఖ్యలు చేశారు. ఎనుముల రేవంత్ రెడ్డి కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి అంటూ ఎద్దేవా చేశారు. డైవర్షన్‌లు తప్ప రేవంత్ రెడ్డి చేసింది ఏమిలేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసమే రైతు భరోసా వేస్తారని ఆరోపించారు. అధికారంలోకి రాగానే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెన్షన్‌లు పెంచిందన్నారు.ఎవరు ప్రశ్నిస్తే వాళ్ళ మీద కేసులు పెట్టి అణిచివేసే ప్రయత్నం చేస్తున్నారు అంటూ ముఖ్యమంత్రిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి భూములకు ఆరులైన్ల రోడ్లు వేసుకుంటున్నారని.. అప్పులపై అసెంబ్లీలోనే ప్రభుత్వం నోరు మూయించామన్నారు. లగచర్ల రైతులకు అండగా కేటీఆర్ నిలబడ్డారని.. కేటీఆర్ ఉద్యమకారుడు, కార్యకర్తే అని తెలిపారు. ఆయనకు ఆపద వస్తే పార్టీ అంతా అండగా ఉండాలని కోరారు. కేటీఆర్‌పై అక్రమ కేసు పెట్టి అన్యాయంగా ఇరికించే ప్రయత్నం చేస్తున్నారు. దృష్టి మళ్లింపు తప్ప ప్రజలకు రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఒక్కసారి రైతు భరోసా ఇచ్చి మళ్లీ ఎగ్గొడతారు. ఢిల్లీకి కమీషన్లు పంపేందుకు డబ్బులు ఉన్నాయి కానీ... పేదలకు ఇవ్వడానికి డబ్బులు లేవంటున్నారు. ప్రశ్నించినందుకే కేటీఆర్‌పై అక్రమ కేసులు పెడుతున్నారని హరీశ్‌రావు అన్నారు.

# వేడెక్కిన ఢిల్లీ ఎన్నికల ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

పథకాన్ని అమలుచేశామని గుర్తుచేశారు. ఎలాంటి షరతులు, పరిమితులు లేకుండా దీన్ని అమలుచేసినట్లు తెలిపారు. ఢిల్లీకి ఈ పథకం ఓ గేమ్‌ఛేంజర్ అవుతుందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే 'ప్యారీ దీదీ యోజన' పథకం కింద ప్రతి మహిళకు ప్రతి నెలా రూ.2,500 ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే.ఇదిలాఉండగా.. దేశ రాజధాని ఢిల్లీలో జరిగే ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం షెడ్యూల్ విడుదల చేసింది. మొత్తం 70 శాసనసభ స్థానాలకు ఫిబ్రవరి 5న ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి 8న ఫలితాలు వెలువడనున్నాయి. ఇదిలావుంటే అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తోన్న తరుణంలో ఢిల్లీ రాజకీయాలు వేడెక్కాయి. ఆప్, భాజపా ఏ వేదికా వదలకుండా విమర్శలు చేసుకుంటున్నాయి. ఈ సమయంలో 'సీఎం బంగ్లా' వివాదం రాజకీయ దుమారం రేపుతోంది. ఈ బంగ్లాను 'శీష్ మహల్' అంటూ భాజపా చేస్తోన్న విమర్శలను ఆప్ తిప్పికొడుతోంది. తాజాగా 'నిజాన్ని చూపిస్తాం' అంటూ ఆ పార్టీ సంజయ్ సింగ్, సౌరభ్ భరద్వాజ్ మీడియాను తీసుకొని ఆ అధికారిక నివాసం వద్దకు వెళ్లారు. అయితే వారి ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు.

మంత్రి, ఎంపీ అధికారాలను పోలీసులు అడ్డుకుంటున్నారని ఆప్ నేతలు మండిపడ్డారు. దాంతో సీఎం నివాసం ముందు గందరగోళ వాతావరణం నెలకొంది. ఆ అధికారిక నివాసంలోకి వెళ్లేందుకు ఆప్ నేతలకు అనుమతి లేదని పోలీసులు తేల్చిచెప్పారు. దానిలో భాగంగా బారికేడ్లు ఏర్పాటుచేశారు. భారీగా పోలీసులను మోహరించారు. 'ఎవరినీ లోపలికి అనుమతించ వద్దంటూ పైనుంచి ఆదేశాలు వచ్చాయని పోలీసులు చెప్పారు. ఈ పోలీసు చర్య భాజపాకు సంతోషాన్ని కలిగిస్తుంది' అని సౌరభ్ విమర్శించారు. తర్వాత సింగ్‌తో పాటు కొద్దిసేపు ధర్నాకు కూర్చొని.. ప్రధాని అధికారిక నివాసం ఉన్న లోక్‌కల్యాణ్ మార్గ్ వైపు వెళ్లారు. పీఎం నివాసం సమీపంలోనే పోలీసులు వారిని అడ్డుకున్నారు.

మరోవైపు ఆప్‌నకు కౌంటర్‌గా భాజపా ఢిల్లీ సీఎం అధికారిక నివాసం వద్దకు వెళ్లినట్లు తెలుస్తోంది. ఢిల్లీలోని 6 ఫ్లాగ్ స్టాఫ్ రోడ్‌లో ఉన్న ప్రభుత్వ బంగ్లాను అరవింద్ కేజ్రీవాల్ సీఎంగా ఉన్న సమయంలో అధికారిక నివాసంగా వినియోగించారు. ఈ బంగ్లాను 'శీష్ మహల్' గా భాజపా అభివర్ణిస్తోంది. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి ఆయన 7-స్టార్ రిసార్ట్‌గా మార్చుకున్నారని విమర్శించింది. దీనికి కౌంటర్‌గా పీఎం నివాసాన్ని 'రాజ్ మహల్' అంటూ విమర్శలు చేస్తోంది.

# ఫార్ములా ఈ కార్ రేసు కేసు ఏసీబీ దూకుడు

(మొదటి పేజీ తరువాయి)

పురపాలకశాఖ ప్రత్యేక కార్యదర్శి అరవింద్ కుమార్ బుధవారం ఉదయం ఏసీబీ విచారణకు వచ్చారు. దాదాపు మూడు గంటలుగా అరవింద్ కుమార్‌ను ఏసీబీ ప్రశ్నించింది. ముగ్గురు ఏసీబీ అధికారుల బృందం.. ఫార్ములా ఈ కార్ రేసులో నిధుల మళ్లింపుకు సంబంధించే ఏసీబీ ప్రత్యేకంగా దృష్టిసారించినట్లు తెలుస్తోంది. రూ.55 కోట్ల నిధులను విదేశీ కంపెనీకి హెచ్ఎండీఏ చెల్లించిన నేపథ్యంలో ఇదే విషయంపై ఏసీబీ అధికారులు ప్రశ్నించారని సమాచారం. రూ.55 కోట్లు ఎఫ్ఈవో సంస్థకు చెల్లించిన నేపథ్యంలో విదేశీ కంపెనీకి నగదు బదిలీ వెనుక ఉన్న అసలు కోణం ఏంటి.. ఇది ఎవరి నిర్ణయం... నగదు బదిలీకి ఆర్బీఐ అనుమతి ఉందా అంటూ అరవింద్ కుమార్‌కు ఏసీబీ వరుస ప్రశ్నలు సంధించినట్లు తెలుస్తోంది. అలాగే ఈ ప్రశ్నలకు అరవింద్ కుమార్ కూడా కీలక సమాచారం చెప్పినట్లు సమాచారం. కేటీఆర్ ఆదేశాలు ఇవ్వడంతోనే నగదు రిలీజ్ చేశామని అరవింద్ కుమార్ స్టేట్‌మెంట్ ఇచ్చినట్లు తెలుస్తోంది. అరవింద్ కుమార్ చెబుతున్న స్టేట్‌మెంట్‌ను ఏసీబీ రికార్డు చేస్తోంది. 55కోట్లు నిధుల విదేశీ అకౌంట్లు కు జమ చేయడం ఎవరి నిర్ణయం..ఆర్థిక శాఖ అనుమతులు లేకుండా ఎందుకు నిధులు రిలీజ్ చేశారు..కేబినెట్ అప్రూవల్ లేకుండా నిధులు రిలీజ్ చేయవద్దని మీకు తెలియదా అంటూ ప్రశ్నల వర్షం కురిపించినట్లు తెలుస్తోంది. కేటీఆర్ ఆదేశాలు ఇవ్వడంతోనే నగదు రిలీజ్‌చేశామని అరవింద్ కుమార్ స్టేట్‌మెంట్ ఇచ్చారు. మంత్రిగా కేటీఆర్ ఆదేశాలు ఇచ్చినా.. ఆ రూల్స్‌ను ప్రజాప్రతినిధులకు చెప్పాల్సిన బాధ్యత ఉంది కదా ?రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా అనుమతి లేకుండా .. బ్యాంక్ ఎలా నగదు బదిలీ చేసింది ? హెచ్ఎండీఏ పరిధిని మించి నగదు బదిలీ చేసింది.. మౌఖిక ఆదేశాలు కేవలం కేటీఆర్ మాత్రమే ఇచ్చారా లేక ఇంకా ఎవరైనా ఉన్నారా ?ఎఫ్ఈవోతో చేసుకున్న అగ్రిమెంట్ ఏంటి? అగ్రిమెంట్‌లోరాసుకున్న నిబంధనలు ఏంటి?గ్రీన్ కో స్పాన్సర్ షిప్ నుంచి వైదొలగడానికి కారణం ఏంటి ?ఒప్పందం ప్రకారం 2024 లో నిర్వహించాల్సిన రేస్ ఎందుకు నిర్వహించలేక పోయారు...? హెచ్ఎండీఏ కార్ రేసింగ్ కోసం కాకుండా .. ఇంకా వేటికైనా నిధులు రిలీజ్ చేశారా ?హెచ్ఎండీఏ నిర్ణయాల్లో చైర్మన్ పాత్ర ఏమైనా ఉంటుందా అంటూ ఇలా వరుసగా ఏసీబీ ప్రశ్నలు సంధించింది. ఓవైపు ఏసీబీ కార్యాలయంలో ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌ను ఏసీబీ ప్రశ్నిస్తుండగా.. మరోవైపు ఈడీ కార్యాలయంలో హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎన్ఎల్ రెడ్డిని ఈడీ అధికారులు విచారించారు. ప్రధానంగా ఈ కార్ రేసులో హెచ్ఎమ్‌డీఏ పాత్ర స్వల్పంగా ఉన్నప్పటికీ స్పాన్సర్స్ చెల్లించాల్సిన డబ్బును హెచ్ఎండీఏ ఎందుకు చెల్లించాల్సి వచ్చిందని బీఎన్ఎల్ రెడ్డిని ఈడీ అధికారులు ప్రశ్నించారు.


## కెటిఆర్‌కు హైకోర్టులో మరోమారు చుక్కెదురు

(మొదటి పేజీ తరువాయి)

లాయర్ ఉండేందుకు హైకోర్టు నిరాకరించింది. విచారణ సమయంలో లాయర్‌తో కలిసి కూర్చునే అవకాశం లేదని తేల్చి చెప్పింది. సీసీ టీవీ పర్యవేక్షణ లేదా కేటీఆర్ కనిపించేంత దూరంలో న్యాయవాది ఉండేందుకు అనుమతి ఇచ్చింది. ఏసీబీ అధికారులు విచారణ చేస్తున్నప్పుడు న్యాయవాది రాంచందర్‌రావు విజిబుల్ డిస్టెన్స్‌లో ఉండేందుకు హైకోర్టు అంగీకరించింది. నేరుగా కేటీఆర్ పక్కన విచారణలో పాల్గొనేందుకు నిరాకరించింది. రేపు ఏసీబీ అధికారుల ఎదుట విచారణకు హాజరుకావాలని కేటీఆర్‌కు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. విచారణపై అభ్యంతరాలు ఉంటే మళ్లీ కోర్టుకు రావొచ్చని తెలిపింది. విచారణ సందర్భంగా న్యాయమూర్తికి కేటీఆర్ వెంట వెళ్లే లాయర్ పేరును న్యాయవాది ప్రభాకర్ రావు తెలిపారు. కేటీఆర్ వెంట మాజీ అడ్వకేట్ జనరల్ జే రామచంద్రరావు వెళ్తారని న్యాయమూర్తికి తెలిపారు. కేటీఆర్‌కు కనిపించే దూరంలో న్యాయవాది ఉంటారని జడ్జి చెప్పారు. కేటీఆర్‌ను ఒక గదిలో, లాయర్‌ను ఒక గదిలో కూర్చోబెట్టి.. విచారణ కనిపించేలా చర్యలు తీసుకోవాలని కోర్టు ఏఏజీకి సూచించింది. లైబ్రరీ విండో నుంచి కేటీఆర్ విచారణను చూడొచ్చని ఏఏజీ కోర్టుకు తెలిపారు. ఇక కేటీఆర్ విచారణను ఆడియో, వీడియో రికార్డు చేయాలని ఆయన తరపు న్యాయవాది కోర్టును కోరారు. ఇందుకు హైకోర్టు నిరాకరించింది. సీసీటీవీ పర్యవేక్షణలో కేటీఆర్‌ను విచారించాలని కోర్టు ఆదేశించింది.

# వ్యాపార దృష్టితో చూడొద్దు

### ప్రైవేట్ విద్యాసంస్థలకు మంత్రి పొన్నం హితవు



**హైదరాబాద్,జనవరి8(వార్త వేదిక సూర్య):** ప్రైవేటు విద్యా సంస్థలు వ్యాపార దృష్టితో కాకుండా, భావి భారత పౌరులను తీర్చి దిద్దాలనే లక్ష్యంతో పనిచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. తెలంగాణ రికాగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ జనరల్ బాడీ మీటింగ్ లో పాల్గొన్న మంత్రి.. విద్యార్థులను తీర్చిదిద్దడంలో ప్రైవేటు విద్యా సంస్థల పాత్ర కీలకమని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలు సమాంతరంగా పనిచేసినపుడే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. రాష్ట్రంలో దాదాపు 60 శాతం విద్యార్థులు ప్రైవేటు సంస్థలల్లోనే చదువుతున్నారని, వ్యాపర దృష్టితో కాకుండా విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చాలనే లక్ష్యంతో పనిచేయాలని సూచించారు. తెలంగాణలో నాణ్యమైన విద్యను అందించేందుకు అందించేందుకు అందరం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, టీఆర్ఎస్ఎంఏ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. మధుసూధన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## పాలకుర్తి, వాల్మీడి దేవస్థానాల అభివృద్ధిపై

# ఎమ్మెల్యే రివ్యూ మీటింగ్

**పాలకుర్తి, జనవరి 08 (వార్త వేదిక సూర్య):**
పాలకుర్తి మండలంలోని ప్రముఖ వాల్మీడి దేవస్థానం మరియు పాలకుర్తి సోమేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి పనులపై జనగాం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా గారితో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి .. పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొని ఆలయాల పెండింగ్ పనుల పురోగతిని సమీక్షించారు..

వాల్మీడి దేవస్థానం మరియు పాలకుర్తి సోమేశ్వర స్వామి ఆలయం వనకొండయగుట్ట ఆలయాల పెండింగ్ అభివృద్ధి పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు..

ఆలయాల ప్రధాన నిర్మాణ పనులు, సౌకర్యాల కల్పన, మరియు భక్తులకు అందించవలసిన సేవలపై దృష్టి సారించారు. ఆలయ ప్రాంతాల్లో నిలిచిపోయిన పనులను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ మరియు సంబంధిత అధికారులను కోరారు.

దేవస్థానాల అభివృద్ధి కోసం ఇప్పటికే కేటాయించిన నిధుల వినియోగం వివరాలను సమీక్షించారు. అభివృద్ధి పనులకు ఇంకా అవసరమైన నిధులపై ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఆలయ ప్రాంగణాల్లో తాగునీరు, పారిశుధ్యం, ప్రామాణిక ఆవరణలు, లైటింగ్ వంటి సౌకర్యాల మెరుగుదలపై చర్చించారు.

భక్తులకు ఆధ్యాత్మిక అనుభవాన్ని మరింత మెరుగుపరచడం కోసం సదుపాయాలు కల్పించాలని చెప్పారు. వాల్మీడి మరియు పాలకుర్తి ఆలయాలను మరియు బొమ్మరపోతాన గ్రామాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేసి, స్థానిక ఆర్థిక వ్యవస్థకు తోడ్పాటు అందించాలని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు..

ఆలయాల చరిత్రను పర్యాటకులకు చాటిచెప్పే విధంగా సమగ్ర ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరాన్ని హైలైట్ చేశారు. సంబంధిత శాఖల మధ్య సమన్వయం కల్పించి, పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే అన్నారు. ప్రతిపాదిత ప్రణాళికలను అమలు చేయడంలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఆలయాల అభివృద్ధి పనులను నిర్దిష్టమైన కాలపట్టికలో పూర్తి చేయాలని అధికారులను ఉద్బోధించారు. భక్తుల అభిప్రాయాలను స్వీకరించి, అవసరాలకు అనుగుణంగా మార్పులు చేపట్టాలని సూచించారు. దేవస్థానాల ఆధ్యాత్మిక చరిత్ర రక్షణకు చర్యలు తీసుకోవడం అత్యవసరమని పేర్కొన్నారు. ఈ రివ్యూ మీటింగ్ ఆలయాల అభివృద్ధికి దోహదం చేయడంలో కీలక మైలురాయిగా నిలిచింది.

పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేసి, ఆలయాలను భక్తుల కోసం మెరుగైన ప్రదేశాలుగా మార్చడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి స్పష్టం చేశారు. ఆలయ అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు మరియు ప్రణాళికల అమలుపై ప్రభుత్వం నుండి మరింత సహకారం తీసుకుంటానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఉన్నత అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామ నాయకులు, ఆలయ సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు..

## నల్గొండ- ఖమ్మం-వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులను మార్చాలి : లింగంగౌడ్

**సికింద్రాబాద్ వార్త వేదిక సూర్య జనవరి 08:**
మార్చిలో జరగనున్న నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఏమ్మెల్సీ ఎన్నికల్లో ఇప్పటికే ప్రకటించిన పీఆర్టీయు అభ్యర్థి పింగళి శ్రీపాల్ రెడ్డి, యుటిఎఫ్ నుండి నర్సిరెడ్డి, టిపిఅర్టియు నుండి హర్షవర్ధన్ రెడ్డిల అభ్యర్థిత్వాలను మార్చాలనీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధిపత్య వైఖరి సంఘాలు అగ్రవర్ణాల అభ్యర్థులనే నియమించడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. అసమానతలు లేని సమాజం కొరకు పనిచేయాల్సిన ఉపాధ్యాయ సంఘాలు ఒకే వర్గానికి జై కొట్టడం బాధాకరం అన్నారు. ఆయా సంఘాల్లో 80 శాతం బడుగు బలహీన వర్గాల కు చెందిన ఉపాధ్యాయులు ఉండగా ఎవరికి టికెట్ కేటాయించ కుండా తమ వారినే ప్రకటించు కోవడం సంఘాల నియంతృత్వనికి నిదర్శనం అన్నారు. తమ సంఘం సామాజిక దృక్పథం తో పని చేస్తాయని చెప్పుకునే సంఘాలు వరుసగా అగ్ర వర్ణాల కే అవకాశం ఇవ్వడం ఉపాధ్యాయ లోకాన్ని మోసం చేయడమే అన్నారు. వారి ఆధిపత్య వైఖరి బట్ట బయలు అయిందన్నారు. బడుగు బలహీవర్గాలకు చెందిన ఉపాధ్యాయులు బయటికి వచ్చి బీసీ అభ్యర్థి నీ పోటీలో నిలిపి సంఘాలకు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం పట్టణ



అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు బిసి కుల సంఘాల జేఏసీ కన్వీనర్ గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్ గొర్రెల పెంపకదారుల సంఘం జిల్లా కార్యదర్శి ఊరిబండి శ్రీనివాస్ యాదవ్ బీసీ యువజన సంఘం నాయకులు ధోనేటి శేఖర్ రాంబాబు సతీష్ తదితరులున్నారు.

## శ్రీనివాస గోవింద వెంకటరమణ గోవింద నామస్మరణతో మారుమోగిన కనకమామిడి వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణం

### నలుమూలల ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు

### ప్రారంభమైన వైకుంఠ ద్వార బ్రహ్మోత్సవాలు

**మొయినాబాద్ జనవరి 08 (వార్త వేదిక సూర్య):**
శ్రీనివాస గోవిందా వెంకటరమణ గోవిందా అంటూ నామస్మరణతో కనకమామిడి వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణం భక్తులతో మారుమోగింది. బుధవారం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం కనకమామిడి గ్రామ సమీపంలో గల హైదరాబాద్–బీజాపూర్ రహదారి పక్కన ఉన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి బ్రహ్మోత్సవాలు మొదటి రోజు 108 కలషాభిషేకంతో శుప్రభాతంతో ప్రారంభించారు. ఈ సందర్భంగా దన్వంతరి హోమం సామూహికంగా నిర్వహించారు. స్వామి వారి పల్లకి నిర్వహించి భక్తులకు స్వామి వారి దర్శనంతో పాటు మహామంగళ హారతి సమర్పించారు. విచ్చేసిన వేలాధి మంది భక్తులకు అన్నప్రసాదం నిర్వహించారు. దీంతో కనకమామిడి వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. భక్తులు అధికంగా రావడంతో స్వామి వారిని దర్శించుకునేందుకు క్యూలో నిలిచి ఉన్నారు, దీంతో వేధపండితులు, ఆలయ పూజారులు నిర్వహించిన ప్రత్యేక పూజలు వెంకటేశ్వర స్వామి నామస్మరణతో మారుమోగాయి. శ్రీనివాస గోవింద శ్రీ వెంకటేష్



గోవింద నామస్మరణతో భక్తులు పరవశమైయ్యారు. ఈ కార్యక్రమంలో వ్యాపారవేత్త మాధవరెడ్డి, మాజీ ఎంపీపీ కండిక రమేష్, బల్వంత్రెడ్డి, శ్రీనివాస్రెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### నేడు కళ్యాణ మహోత్సవం....

ంవెంకటేశ్వర స్వామి వైకుంఠ ద్వార దర్శనం సందర్భంగా నేడు గురువారం కనకమామిడి వెంకటేశ్వర స్వామి ఆలయంలో తిరు కళ్యాణం నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ కొండా లక్ష్మీకాంత్ రెడ్డి, నిర్వహకులు ఈశ్వర్రెడ్డి, పూజారి నరేంద్రచారిలు తెలిపారు. కళ్యాణ



మహోత్సవానికి వివిధ ప్రాంతాలతో పాటు జంట నగరాల నుంచి వేలాది మంది భక్తులు రానుందున భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అదే విధంగా ఈ కళ్యాణ మహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర మంత్రులు పాల్గొన నున్నట్లు సూచించారు.
ఇందుకు భారీ ఏర్పాట్లు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. విచ్చేసే భక్తులందరూ భక్తిభావంతో స్వామి వారి దర్శనంతో పాటు అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని విజయ వంతం చేయాలన్నారు.

## హయత్ నగర్ డివిజన్ భా.జ.పా. అధ్యక్షునిగా ఎనికైనా గంగాని శ్రీను

**ఎల్ బి నగర్, వార్త వేదిక సూర్య,08 జనవరి:**
హయత్ నగర్ డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షునిగా సీనియర్ నాయకులు గంగాని శ్రీను ఎన్నికయ్యారు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి వారి కార్యాలయంలో నియామక పత్రం గంగాని శ్రీను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా హయత్ నగర్ డివిజన్ కళ్లెం నవజీవన్ రెడ్డి మరియు తనను ఎన్నుకున్న డివిజన్ బూత్ అధ్యక్షులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. రాబోవు కాలంలో భార తీయ జనతా పార్టీని హయత్ నగర్ డివిజన్లో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని ఎల్లప్పుడు డివిజన్ కార్యకర్తలకు అండగా నిలుస్తానని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కళ్లెం రవీందర్ రెడ్డి, మల్కాజ్గిరి పార్లమెంటు జాయింట్ బండారి భాస్కర్, కన్వీనర్ కొత్త రవీందర్, డివిజన్ మాజీ అధ్యక్షులు ఉగాది ఎల్లప్ప,ప్రధాన కార్యదర్శి గోవింద చారీ,నాయకులు గంగాని రాము,ఎర్ర శ్రీకాంత్,ఎర్ర శ్రీనివాస్ మరియు ఇతర కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర స్థాయి క్రికెట్ క్రీడోత్సవ బహుమతి ప్రధానోత్సవం

**తొర్రూర్, వార్తా వేదిక సూర్య, జనవరి 8:**
తొర్రూరు మండలం హరిపిరాల గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రికెట్ క్రీడోత్సవ బహుమతి ప్రధానోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి విజేతలైన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు. మొదటి బహుమతి మరియు ద్వితీయ బహుమతి తృతీయ బహుమతి పొందిన జట్లకు ట్రోఫీలు, నగదు బహుమతులు, ప్రశంసాపత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. విజేత జట్లకు అభినందనలు తెలియజేసి, వారి కృషిని ప్రశంసించారు. క్రీడలు యువత శారీరక మరియు మానసిక శ్రేయస్సుకు ముఖ్యమైనవని ఎమ్మెల్యే పేర్కొన్నారు. క్రీడలు పోటీ సామర్థ్యాన్ని, నాయకత్వ గుణాలను, మరియు జట్టుగా పనిచేసే నైపుణ్యాలను పెంపొందిస్తాయని అన్నారు. క్రీడల ద్వారా యువత ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకుని, వారి భవిష్యత్తును మెరుగుపరచుకోవాలి" అని సూచించారు. అంబేద్కర్ యువజన సంఘం గ్రామ స్థాయిలో క్రీడల ప్రచారం



మరియు యువతకు అవకాశం కల్పించడంలో చూపిస్తున్న కృషిని ప్రశంసించారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం నుంచి అవసరమైన అన్ని సహాయాలు అందిస్తామని హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాలలో క్రీడాసదుపాయాల అభివృద్ధి కోసం



ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తామని తెలిపారు..
ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, క్రీడా సంఘం సభ్యులు, క్రీడాభిమానులు, మరియు గ్రామ ప్రజలు, తదితరులు, పాల్గొన్నారు..




## సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు కొత్త మెనూ అమలు చేయాలి : లింగంగౌడ్



**సికింద్రాబాద్,జనవరి 08 (వార్త వేదిక సూర్య):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన కొత్త మెనూని సంక్షేమ వసతి గృహాలలో అమలు చేయాలనీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ పేర్కొన్నారు. అధికారులు అలసత్వం వహిస్తున్నారని తక్షణమే కొత్త మెనూ అమలుపరిచే విధంగా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సంక్షేమ వసతి గృహాలలో ఇరుకు గదుల్లో నివసిస్తున్న విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. వారికి అనారోగ్య సమస్యలు కూడా వస్తున్నాయి. కావున విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వసతి గృహాలకు గురుకుల పాఠశాలలకు, కళాశాలలకు సొంతభవనాలని నిర్మించాలని పెండింగ్లో ఉన్న మెస్ బకాయిలను కూడా తక్షణమే విడుదల చేయాలనీ లింగంగౌడ్ రాష్ట్ర ప్రభుత్వానికీ విజ్ఞప్తి చేశారు.

## మోండా మార్కెట్ డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక హౌస్ అరెస్టు

**సికింద్రాబాద్, జనవరి 08 (వార్త వేదిక సూర్య):**
భారతీయ జనతా పార్టీ కార్యాలయంపై దాడి చేయడం కాంగ్రెస్ పార్టీ నాయకులు సిగ్గుచేటని ఆరోపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రభుత్వం ఏర్పడి




ఒక సంవత్సరం ఆయనా కూడా ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని మండిపడ్డారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నేతలు వారి తీరును మార్చుకోకపోతే ఇంకా ముందు ముందు పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఆమె వెంట ప్రశాంత్, స్థానిక బీజేపీ నేతలు ఉన్నారు

## కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్‌ను కలిసిన మోండా మార్కెట్ డివిజన్ కాంగ్రెస్ నేతలు

**సికింద్రాబాద్, జనవరి 08 (వార్త వేదిక సూర్య):** మోండా మార్కెట్ డివిజన్ పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు బుధవారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ను మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారికి శ్రీ పాండు రంగా విఠలేశ్వర వేంకటాద్రి స్వామి దేవాలయం శ్రీ గోదా కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికను అందజేశారు. అదేవిధంగా వారి



చేతుల మీదగా నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ 2025 నూతన సంవత్సరంలో ప్రత ఒక్కరూ అనుకున్న విజయాన్ని సాధించి ఎల్లప్పుడూ సంతోషంగా సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నేతలు యువకులు పాల్గొన్నారు.

## సీఎం దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బిజెపి శ్రేణులు

**ఎల్ బి నగర్, వార్త వేదిక సూర్య, 08 జనవరి:** బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ గుండాలు చేసిన దాడిని ఖండిస్తూ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి ఆధ్వర్యంలోబుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేసారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నిజస్వరూపం బయటపడిందన్నారు. ప్రభుత్వం నడవాలంటే ప్రజా సంక్షేమం, ప్రజల కోసం ప్రభుత్వం నడవాలి తప్ప ఈతరహ గుండాలుగా పార్టీ ఆఫీసులపై దాడులు చేయడం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికే చెల్లిందన్నారు. పార్టీల పెద్దలు ఏదైనా తప్పుడు మాటలు మాట్లాడితే ప్రచార మాధ్యమాల ద్వారా ప్రజలకు తెలిజేసే విధంగా చేయాలి కానీ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం



నాయకులు గుండాల మాదిరిగా బిజెపి ఆఫీసులోకి వచ్చి దాడులు చేయడం హేయమైన చర్యన్నారు. ప్రభుత్వం అధికారంలో ఉందని ఇష్టానుసారంగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకోమని, జరిగిన దాడికి ఖచ్చితంగా బీజేపీ పార్టీ నుండి ప్రతిస్పందన ఉంటుందని హెచ్చరించారు. కార్పొరేటర్లు కొప్పుల నరసింహ రెడ్డి ,నాయికోటి పవన్ కుమార్, కొత్త రవీందర్ గౌడ్, జక్కిడి ప్రభాకర్ రెడ్డి, అంజన్ కుమార్ గౌడ్, నాంపల్లి రామేశ్వర్, కలంశెట్టి లయ, నూతి శ్రీనివాస్, కృష్ణంరాజు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసిన బిజెపి నాయకులు

**సంస్థాన్ నారాయణపురం, జనవరి 08 (వార్త వేదిక సూర్య):** మండల కేంద్రంలో బీజేపీ, బిజెవైఏం ఆధ్వర్యంలో కాంగ్రెస్ గుండాలు తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ కార్యాలయం పైన చేసిన దాడికి నిరసనగా కాంగ్రెస్ పార్టీ దిష్టి బొమ్మ దహనం చేసి రాస్తా రోకో చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతి రాజకీయపార్టీకి నిరసన తెలిపే హక్కు ఉంటుంది.కానీ దాడులు చేసే విష సంస్కృతి కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంచి పోషిస్తున్నారు.

హైదారాబాద్ నాంపల్లిలో తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యాలయమైన డా.శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ భవనంపైన బీజేపీ నాయకులు, కార్యకర్తల పైన కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండాల్లగా దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు.దేశ వ్యాప్తంగా బీజేపీ కార్యకర్తలు దాడులు చేస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎక్కడికి వెళ్తారు. గాంధేయ వాదులం అంటూ హింసను ప్రోత్సహిస్తున్నారు. తక్షణమే రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రాజీనామా చేసి బీజేపీ



పార్టీకి క్షమాపణలు తెలపాలి అని అన్నారు.

అనంతరం కాంగ్రెస్ పార్టీ దిష్టి బొమ్మ ను దహనం చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు భాస్కర్ నరసింహ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు దాసోజు వెంకటాచారి, వంగరి రఘు, నందగిరి జగత్ , గడ్డం స్వామి,జక్కార్తి బిక్షపతి,ఉప్మాగుల గిరిబాబు,సంగిశెట్టి లక్ష్మీనారాయణ, ఎలిజల శ్రీను, ఆతుకూరి రాములు, కొర్ర నరేం దర్, భూస శ్రీను, కట్కూరి వెంకటేష్, బద్దం యాదయ్య, ఆత్కూరు యాదగిరి, ఇంద్రసేనారెడ్డి ,గుండా మల్లేష్ నవీన్ చారి, శ్రీకాంత్, చక్రి,సురేందర్, శంకర్ ,హతీరం ,మంజునాథ్, కోగురు శ్రవణ్ కుమార్, నాగరాజు, వీరమల్ల శ్రీను, ఉప్పల నరేష్, బోడ శివ, జగన్, రాజు, సాయిరాం, బద్దం కిరణ్ ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# సుద్దాలలో నూతన నమస్తే సుద్దాల-2025 క్యాలెండర్ ఆవిష్కరణ

### వాస్తవాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్న నమస్తే సుద్దాల వాట్సప్ గ్రూప్ క్యాలెండర్

### తొలిసారి నమస్తే సుద్దాల క్యాలెండర్ ఆవిష్కరణ

**గుండాల, జనవరి 08 (వార్త వేదిక సూర్య):** సుద్దాల గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి గుడి ఆధ్వర్యంలో అన్ని దేవాలయ పటాలు ఉండేలా నమస్తే సుద్దాల క్యాలెండర్ ఆవిష్కరణ నూతన సంవత్సరం 2025 క్యాలెండర్‌ను గుండాల మండల పరిధిలోని సుద్దాల గ్రామ ఆవరణంలో నమస్తే సుద్దాల నూతన క్యాలెండర్ 2025 సుద్దాల గ్రామ పెద్దల మధ్య అవిస్కరణ చేయడం జరిగింది అదేవిధంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ వార్తలను వేగవంతంగా న్యూస్ అందించడంలో మిత్రులు నమస్తే సుద్దాల వాట్సప్ గ్రూప్ ముందుందని అన్నారు.ఈ గ్రూప్ యొక్క నియమ నిబంధనల కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. కార్యక్రమానికి దాతలు సహాయ సహకారాలు అందిస్తున్నారని వారి సహాయ సహకారాలతో మునుముందు మంచిమంచి కార్యక్రమాలు చేసేందుకు ప్రాణాలిక రూపొందించామని అన్నారు.

ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిధులకు చిరు సన్మానం



కార్యక్రమాన్ని కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ గడ్డమీది పాండరీ గౌడ్,వేద పండితులు వేపా నర్సింహమూర్తి,సరబోజు వెంకటేశ్వర చారి,గూడ రాజా బోస్ గౌడ్ ,సుద్దాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బడక వెంకన్న,గూడ యాదయ్య,దంతురి మల్లయ్య గౌడ్,కాసం నాగేష్,బత్తిని మహేష్ గౌడ్ ,కొత్తపల్లి కృష్ణ మూర్తి,యమగాని గోపాల్ ,యమగాని సత్యనారాయణ,జంపాల సోమన్న, బిసు భిక్షపతి,కాసం శ్రీను,ఎలా లింగం,గూడ అబ్బాస్, సూదర్శనం యాదగిరి,వెంకటయ్య, బాషా, కృష్ణమూర్తి, సత్య నారాయణ, లక్ష్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల్లో ఎస్సీ,ఎస్టీ,బీసీ జనరల్ సీట్లకు దరఖాస్తులు


### - కలెక్టర్ ఎం హనుమంతరావు

**యాదాద్రి భువనగిరి బ్యూరో,జనవరి 08 (వార్త వేదిక సూర్య):** గురుకులాల్లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ కోటాలో 60,000 సీట్లకు ప్రవేశ పరీక్ష కోసం దరఖాస్తుల ఆహ్వానం...

ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్న ప్రభుత్వ గురుకులాల్లో ప్రవేశాల కోసం విద్యార్థినీ విద్యార్థులు ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు నేడు ఒక ప్రకటన లో తెలిపారు.

2025-26 విద్యా సంవత్సరంలో వివిధ గురుకులాల్లో ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశాల కోసం ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరి 23న కామన్ ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహించనుందని తెలిపారు.

గురుకులాల్లో విద్యను అభ్యసించదల్చిన బాలబాలికలు https://tgcet.cgg.gov.in ద్వారా ఆన్లైన్‌లో ఫిబ్రవరి 01వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవా లని కలెక్టర్ సూచించారు. దరఖాస్తు చేసుకునేందుకు కుల ధ్రువీకరణ పత్రం నెంబరు, ఆదాయ ధ్రువీకరణ పత్రం నెంబరు, ఆధార్ కార్డు నెంబరు, బర్త్ సర్టిఫికెట్,



ఫోటో అవసరమని తెలిపారు.

పై ధ్రువీకరణ పత్రాల సత్వర జారీ కోసం కలెక్టరేట్లో సహాయ కేంద్రం ఏర్పాటు చేశామని, ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ కేంద్రం తెరిచి ఉంటుందని అన్నారు.

2025-26 విద్యా సంవత్సరానికి గాను ఎస్సీ, ఎస్టీ, బీసీ, సాధారణ గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశాలకు, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6 నుండి 9 వ తరగతి వరకు ఖాళీ సీట్లలో ప్రవేశాల కోసం, గౌలిదొడ్డిలోని సాంఘిక సంక్షేమ గురుకులంలో 9వ తరగతిలో ప్రవేశాల కోసం, ఖమ్మంలోని గిరిజన సంక్షేమ గురుకులం, పరిగిలో ఎస్.ఓ.ఈలలో 8వ తరగతిలో ప్రవేశాలకై, అలుగునూరులోని సి.ఓ.ఈలో 9 వ తరగతిలో అడ్మిషన్ల కోసం, రుక్మాపూర్ సైనిక్ స్కూల్, మల్కాజ్ గిరి ఫైన్ ఆర్ట్స్ స్కూల్ లో 6 వ తరగతిలో ప్రవేశాల కోసం ఆసక్తి గల విద్యార్థులు ఆన్లైన్ ద్వారా గడువులోపు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా మైనార్టీ మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ

**యాదాద్రి భువనగిరి బ్యూరో, జనవరి 08 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ క్రైస్తవ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ వారు "ఇందిరమ్మ మహిళా శక్తి పథకం" ద్వార మైనారిటీ మహిళల కు ఉచిత కుట్టు మిషన్ లు అందివ్వనున్నారు, కావున తేది: 20.01.2025 వరకు అర్హులైన మైనారిటీ క్రైస్తవ మహిళలు ఆన్లైన్ TGOBMMS web: tgobmms.cgg.gov.in ద్వార దరఖాస్తు చేసుకోగలరు.

### అర్హత కొరకు కావలసినవి

1. క్రైస్తవ మతానికి చెందిన వారై ఉండాలి. కుల దృవీకరణ పత్రం B.C (C) మీసేవా ద్వార జారీ చేసినది అయి ఉండాలి లేదా బాప్టిసం సర్టిఫికేట్ చర్చి ద్వారా లేదా క్రిస్టియన్ మైనారిటీ దృవీకరణ పత్రం తహసిల్దార్ జారీ చేసినది అయి ఉండాలి.
2. నిరుపేద, నిరాశ్రయులు, వితంతువు, విడాకులు అయిన మహిళలు, అనాధ మరియు ఒంటరి మహిళలకు ప్రాధాన్యత ఇవ్వబడును.
3. తెల్ల రేషన్ కార్డు / ఆహారభద్రత కార్డ్
4. తెల్ల రేషన్ కార్డు/ఆహారభద్రత కార్డ్ రెండూ లేకపోతే గ్రామీణ ప్రాంతం వారికి 1.50 లక్షలు మరియు పట్టణ ప్రాంతం వారికీ 2.00 మించకుండ ఆదాయ దృవపత్రం ఉండాలి.
5. ఆధార్ కార్డు (నివాస ధృవీకరణ)
6. వయస్సు 21 సం. నుండి 55 సంవత్సరాలు (వయసు ధృవీకరణ కొరకు ఓటర్ ఐడిఓ కార్డ్/ఆధార్ కార్డ్)
7. తెలంగాణ క్రైస్తవ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ లేదా ఏదైనా ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థ ద్వార నేర్చుకున్న టైలరింగ్ సర్టిఫికేట్ (ఐచ్ఛికం/ఆప్షనల్)
8. కనీసం 5వ తరగతి విద్య అర్హత కలిగి ఉండాలి .
9. అభ్యర్థి సెల్ఫ్ డిక్లరేషన్ ( గడిచిన 5 సంవత్సరాల కాలములో తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఎటువంటి ఆర్థిక మరియు వస్తువు లబ్ది పొందలేదని ) ఇవ్వాలి.

ఆన్‌లైన్ ద్వార దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను/ హార్డ్ కాపీలను తమ వద్దనే భద్రపరచుకోవాలి.

ఇతర వివరముల కొరకు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయము, రూమ్ నెంబర్ F-16, సమీకృత జిల్లా కలెక్టర్ గారి కార్యాలయం, యాదాద్రి భువనగిరి నందు సంప్రదించగలరని శ్రీ పి.యాదయ్య (మొబైల్ నెంబర్: 9505640004) జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి గారు కోరినారు.



# వాలిబాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన సుద్దాల జెడ్పి ఎచ్ ఎస్ విద్యార్థిని విద్యార్థులు

### పాటశాలలతో పోటీ పడి బాలికలు మొదటి స్థానం కైవసం బాలురు ద్వితీయ స్థానం

**గుండాల వార్తవేదిక సూర్య బుధవారం 08:** ఆలేరు వాలీబాల్ ఆటల్లో రామచంద్ర రెడ్డి స్మారక ఫౌండషన్ టీం క్రీడలలో ప్రత్యేక శిక్షణ అందిస్తున్న పి ఇ టి అమరెందర్ కి అభినందనలు తెలిపిన సుద్దాల మరియు బ్రాహ్మణపల్లి గ్రామస్తులు ఆలేరులో డాక్టర్ ఆరుట్ల కమలాదేవి రాంచంద్రారెడ్డి స్మారక క్రీడలలో బాగంగా వాలీబాల్ విభాగంలో జరిగిన పోటీల్లో సుద్దాల గ్రామానికి చెందిన జడ్పీ ఎచ్ యెస్ స్కూల్ విద్యార్థులు వాలీబాల్ పోటిల్లో బాలికలు మొదటి బహుమతి కైవసం చేసుకున్నారు. అలాగే బాలురు ద్వితీయ స్థానం కైవసం చేసుకొని.బహుమతులు అందుకున్నారు.ఈ సందర్భంగా గుండాల మండల ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు మండల ప్రజలు విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, మరియు మాజీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, విద్యార్థులు ఉపాధ్యాయులు మరియు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.






# వాలీబాల్ టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలి

### టోర్నమెంట్ స్పాన్సర్ గుడిమల్కాపురం మాజీ ఎంపీటీసీ శివరాత్రి కవిత విద్యాసాగర్

**సంస్థాన్ నారాయణపురం వార్త వేదిక సూర్య న్యూస్ జనవరి 8:** గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడా పోటీలు దోహదపడతాయని గుడిమల్కాపురం మాజీ ఎంపిటిసి వాలీబాల్ టోర్నమెంట్ స్పాన్సర్ శివరాత్రి కవిత విద్యాసాగర్ అన్నారు. నారాయణపురం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఎస్ ఎన్ పి ఎల్ సీజన్ -2 వాలీబాల్ టోర్నమెంట్ పోస్టర్ ను గురువారం ఆయన ఆవిష్కరించారు. ఈనెల 11వ తేదీ నుండి 13వ తేదీ వరకు వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. మొదటి బహుమతి 20,016, రెండవ బహుమతి 15,016, మూడవ బహుమతి 5,016, మ్యాన్ ఆఫ్ ద సిరీస్ 2,016 అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ 30 అధ్యక్షుడు లారి బిక్షం, ఆర్గనైజర్లు సోమనబోయిన చంద్రశేఖర్, రాచకొండ గిరిబాబు, చిలువేరు శంకర్, కొప్పు రామకృష్ణ, శ్రీను, సండా శ్రీకాంత్, చిలువేరు మహిపాల్ పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఏసిపి మధుసూదన్ రెడ్డి

**సంస్థాన్ నారాయణపురం, జనవరి 08 (వార్త వేదిక సూర్య):** మండల కేంద్రంలోని ప్రీమియర్ లీగ్ 2025 ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రికెట్ టోర్నమెంట్స్ సందర్భంగా మాట్లాడుతూ క్రీడల వల్లన శారీరికంగా ద్రోహదా పడుతూ క్రీడాలను ప్రోత్సహించాలని అన్నారు ముద్దంగుల నరసింహ ఉప్పల లింగస్వామి ఆర్గనైజర్స్ ఉప్పల నాగరాజు వీడెం సాయి కొప్పు రామకృష్ణ పెద్దగోని



రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి సహకరిస్తున్న గత నాలుగు సంవత్సరాలుగా ప్రీమియర్ లీగ్ క్రీడాకారులకు ప్రోత్సహిస్తూ ముందుకెళ్లాలని సూచించారు ఈ కార్యక్రమంలో నారాయణపూర్ మండలం ఎమ్మార్వో కృష్ణయ్య. మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి సభ్యులు వీరమల్ల భానుమతి వెంకటేశం మాజీ సర్పంచులు కోన్ రెడ్డి నరసింహ జైపాల్ రెడ్డి కరెంటు బిక్షపతి నాయక్ చౌటుప్పల్ సిఐ రాములు స్థానిక ఎస్సై జగన్ దుబ్బాక భాస్కర్. బాలు నాయక్ యువజన సంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది గెలుపొందిన క్రీడాకారులకు ఫీల్డ్ తో శాలువాలతో సన్మానించడం జరిగింది.

# వేములకొండ పిహెచ్‌సిని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ

**వలిగొండ,జనవరి 08 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా డిఎంహెచ్వో డాక్టర్ ఎం మనోహర్ ఆకస్మిక తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు, ఫార్మసీ, ల్యాబ్ రికార్డులను




తనిఖీ చేశారు.అన్ని రకాల ఆరోగ్య సేవలను సమీక్షించారు. అవుట్ పేషెంట్స్‌తో మాట్లాడి వైద్య సేవల గురించి తెలుసుకున్నారు. బిపి షుగర్ వ్యాధిగ్రస్తుల మందుల నిలువలను పరీక్షించి అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ ప్రసిద్ద్, డాక్టర్ ఉమా మహేశ్వరి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ ఆరుట్ల కమలాదేవి రామచంద్రారెడ్డి స్మారక క్రీడోత్సవాలు

### విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలిపిన: వేప నరసింహమూర్తి శర్మ

**గుండాల వార్తవేదిక సూర్య బుధవారం 08:** యాదాద్రి జిల్లా సుద్దాల గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు డాక్టర్ ఆరుట్ల కమలాదేవి రామచంద్రారెడ్డి స్మారక క్రీడోత్సవాలు పాల్గొని అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సుద్దాల గ్రామం నుండి జిల్లాలోని వివిధ పాఠశాలల బాలికలకు వాలీబాల్ క్రీడలు నిర్వహించగా అందులో మొదటి స్థానంలో జిల్లా పరిషత్ సుద్దాల విద్యార్థినులు రాణించడం సంతోషంగా ఉందని



అదేవిధంగా ద్వితీయ స్థానంలో బాలురు ప్రతిభను కనబరచడంతో బాలబాలిక ఇరువులకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వచనాలు అందజేశారు ఈ సందర్భంగా సుద్దాల గ్రామ శ్రీ శ్రీ శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయ ప్రధాన అర్చకులు వేప నరసింహమూర్తి శర్మ మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడల ద్వారా మంచి మానసిక ఉల్లాసం కలుగుతాయని తెలియజేశారు పిల్లలు చదువుల పట్ల క్రీడల పట్ల ఆసక్తి చూపడం ద్వారా భవిష్యత్తులో శారీరక మానసిక రుగ్మతలు తొలగి మంచి జీవనశైలి అలవాటు పడుతుందని తెలియజేశారు ప్రభుత్వాలు ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థులను ప్రోత్సహించే విధంగా క్రీడాకారులకు క్రీడలకు సంబంధించిన సామాగ్రి అందజేయాలని తెలియజేశారు.

# వృద్ధాశ్రమాలను సందర్శించిన జిల్లా న్యాయ సేవ ప్రధాన న్యాయమూర్తి

**యాదాద్రి భువనగిరి బ్యూరో, (వార్త వేదిక సూర్య):** జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ యాదాద్రి భువనగిరి అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు సూచనల మేరకు సంస్థ కార్యదర్శి వి. మాధవిలత చీమలకొండూరు లోని షిర్డీ సాయి వయోవృద్ధుల ఆశ్రమం, బొమ్మలరామారం లోని గ్రేట్ ఇండియా కమిషన్ బాలల, బాలికల సంరక్షణ కేంద్రం , తుర్కపల్లి లోని ఆధరణ బాలల సంరక్షణ కేంద్రం సందర్శించి హోమ్స్ పటిష్ట నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలకై తగు సూచనలు చేసి జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ రూపొందించిన బాలలకు స్నేహ పూర్వకంగా అందించాల్సిన న్యాయ సేవల పథకం మరియు ఈ పథకం క్రింద ఏర్పాటు చేసిన యూనిట్ పరిచయం మరియు విధి విధానాలు, బాల బాలికలకు అందించవలసిన న్యాయ సేవలు అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎస్. జైపాల్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ జి. శంకర్, హోమ్స్ నిర్వాహకులు పాల్గొన్నారు.








## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

**రామన్నపేట :జనవరి 8 (వార్తా వేదిక సూర్య):** రామన్నపేట మండలం లక్ష్మాపురం కి చెందిన తెలంగాణా ఉద్యమకారులు గడ్డం స్వామి అనారోగ్యంతో ఇటీవల హాస్పిటల్‌లో మరణించడం జరిగింది. వారి కుటుంబాన్ని ఆదుకోవాలని ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు ను మృతుడి భార్య సుశీలమ్మ కి సీనియర్ కాంగ్రెస్ యువ నాయకులు బత్తుల నవీన్ కుమార్ (పల్ల) ఆధ్వర్యంలో అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాచకొండ అనంత చారి, శ్రీనివాస్ రెడ్డి, పెద్దోల మల్లేశం, మెండె కృష్ణ, దాసరి మల్లేశం, యూత్ నాయకులు బత్తిని నరేష్ ,గణేష్, దుడ్డు గణేష్, కొమ్ము ప్రశాంత్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఆశాలకు సర్వే పెండింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలి: సిఐటియు

**నల్లగొండ టౌన్, జనవరి 8(వార్తా వేదిక సూర్య):**
ప్రభుత్వం వివిధ సర్వేలు చేయించిన సందర్భంలో ఆశాలకు ఇస్తామన్న డబ్బులు వెంటనే ఇవ్వాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సూపరిండెంట్ గోవిందు కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ గత సంవత్సరం లెప్రసీ పల్స్ పోలియో సర్వేలు ప్రభుత్వ నిర్వహిస్తున్న వివిధ ఎగ్జామ్స్ సెంటర్ల దగ్గర డ్యూటీలకు డబ్బులు ఇస్తామని పనిచేయించుకొని ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని ఆరోపించారు. అన్ని రకాల పెండింగ్ డబ్బులు ప్రభుత్వం చెల్లించే వరకు కొత్తగా ఎలాంటి సర్వేలు చెయ్యొద్దని యూనియన్ నిర్ణయించిందని దాని ప్రకారం అనేక మండలాల్లో సర్వేలు చేయకుండా ఆపామని తెలిపారు. అధికారులు ఒత్తిడి చేసి ఆశలను భయభ్రాంతులకు గురిచేసి సర్వేలు చేయాలని చెప్పడం సరికాదని అన్నారు. అధికారులు ప్రభుత్వానికి పెండింగ్ డబ్బులన్నీ చెల్లించాలని కోరకుండా ఆశాలను బెదిరింపులకు పాల్పడ వద్దని తెలిపారు.
ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, నాయకులు అవుట రవీందర్, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు ఎడవెల్లి ప్రేమలత, సిహెచ్ వీరభద్రమ్మ ,ఎర్ర సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌పై పెట్టిన కేస్ ఫాల్స్ కేస్

### - ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి

**నల్లగొండ టౌన్, జనవరి 8(వార్తా వేదిక సూర్య):** నల్గొండలోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి మాట్లాడుతూ.. కేటీఆర్ పై పెట్టిన కేస్ ఫాల్స్ కేస్ అని...దాంట్లో పస లేదు అన్నారు.. కుట్రపూరితంగా కేస్ పెట్టారు.. రివెంజ్ కేస్ ల



ఉంది... ఇది ముమ్మాటికీ రాజకీయ కక్ష్య సాధింపు కేస్.. కోర్టు విచారణ చేసుకోండి అని చెప్తే కాంగ్రెస్ పార్టీ మంత్రులు, అనుకూల మీడియా కేటీఆర్ దోషి అని కోర్టు చెప్పింది అని దుష్ప్రచారం చేస్తున్నారు.రాష్ట్రంలో మోసపు పాలన నడుస్తుంది... డైవర్షన్ పాలన నడుస్తుంది.. రైతు భరోసాలో 15 వేలు ఇవ్వకుండా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీపై వెల్లువెత్తిన ఆగ్రహాన్ని పక్కదారి పట్టేలా కేటీఆర్ పై కేస్ లు పెడుతున్నారు అన్నారు. ఈడి, ఎసిబి లు పోటీలు పడి మరీ కేస్ లు పెడుతున్నారు. కేటీఆర్ కేస్ లకు భయపడే వ్యక్తి కాదు.. ఉద్యమ శిఖరం కేటీఆర్.జైల్ లు, కేస్ లు కేటీఆర్ ని అపలేవు. కడిగిన ముత్యంలా కేటీఆర్ గెలుస్తారు... పోరాటం వాళ్ళ రక్తం లోనే ఉంది... కెసిఆర్ లాంటి గొప్ప పోరాటయోధుడి కుమారుడు కేటీఆర్... రేవంత్ రెడ్డి నోట్ల కట్టలతో ఎసిబి కి అడ్డంగా దొరికిన దొంగ.. పట్టపగలు అడ్డంగా దొరికిన రేవంత్ కు అన్ని దొంగ బుద్దిలే ఉన్నాయి..ఇవి అన్ని ప్రజలకు తెలుసు. ఎమ్మెల్సీ కోటిరెడ్డి..ఇంకా ఈ ప్రెస్ మీట్ లో.. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కె.వి.రామారావు, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు జమాల్ ఖాద్రి,రంజిత్, కనగల్ మండల పార్టీ అధ్యక్షుడు అయితగోని యాదయ్య, విద్యార్థి నాయకుడు బొమ్మరబోయిన నాగార్జున. తదితరులు పాల్గొన్నారు.

**విలేకరులు కావలెను:**
వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును
పూర్తి వివరాలకు సంప్రదించగలరు.
పోలోజు శ్రీనివాసాచారి
చైర్మన్ & ఎడిటర్.
9985389183

# జిల్లాలో దొంగతనాల నివారణకు పటిష్ట నిఘా

## ప్రత్యేక బృందాలు ఏర్పాటు: జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్




**నల్లగొండ టౌన్, జనవరి 8(వార్తా వేదిక సూర్య):**
మీ ఇంటి పరిసరాల్లో,కాలనీల్లో మరియు ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీటీవీ కెమెరాల ప్రాముఖ్యత ఎంతో ముఖ్యం.అనుమానిత వ్యక్తుల కదలికలపై అప్రమత్తంగా ఉండాలి,వెంటనే తగు సమాచారాన్ని సంబంధిత పోలీస్ స్టేషన్ కి అందించాలి. జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో జిల్లాలో దొంగతనాలు నివారణకు పగలు రాత్రి పటిష్ఠ గస్తీ నిర్వహించాలని, పాత నేరస్తుల కదలికలపైన ఎప్పటికప్పుడు నిఘా పెట్టాలని అధికారులకు సూచించారు. రాత్రి,పగలు అన్ని ప్రాంతాల్లో క్షుణ్ణంగా గస్తీ నిర్వహించాలని పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో అనుమానిత వ్యక్తుల కదలికల పైన నిఘా పెట్టాలని అన్నారు .ప్రతి కాలనిలలో ముఖ్యమైన కూడలిలో,రహదారుల వెంట సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

జిల్లా ప్రజలు కూడా ఈ విషయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో దొంగతనాల నివారణకు జిల్లా పోలీస్ యంత్రాంగం పటిష్ఠ నిఘా ఏర్పటు చేసి అన్ని ప్రాంతాలలో నిఘా పెట్టి నియంత్రణ చర్యలు చేపట్టామని అన్నారు.మీ ఇంటి పరిసరాల్లో, కాలనీల్లో,షాపులలో సిసిటివి కెమెరాలు అమర్చుకోవడం చాలా ముఖ్యమని, ఏదైనా సంఘటన జరిగిన వెంటనే సంబంధిత వ్యక్తుల కదలిక పై తగు చర్యలు తీసుకునుటకు వీటి ప్రాముఖ్యత చాలా అవసరం ఉంటుందని అన్నారు.కాబట్టి ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాల్లో కాలనీల్లో,షాపులలో మరియు ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. దొంగతనాల నియంత్రణ జిల్లా ప్రజలు ఈ దిగువ తెలియజేసిన నిబంధనలు పాటిస్తూ పోలీస్ వారికి సహకరించగలరు.

1. మీ విలువైన వస్తువులు బంగారం మరియు నగదు బ్యాంక్ లాకర్ లో బద్రపరచండి.మీ యొక్క ఇంటి డోర్ కి సెంట్రల్ లాకింగ్ వాడండి.
2. సుదూర ప్రాంతాలకు వెళ్లే పట్టణ మరియు గ్రామంలోని ప్రజలు సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు ముందు గానే తెలియజేస్తే అక్కడ పోలీస్ వారు నిఘా ఏర్పాటు చేయవచ్చు.
3. మీ యొక్క ఇంటికి,షాపులు, కాలనీలు,పరిసరాలు,షాపింగ్ మాల్స్ హై క్యాలిటి కెమెరాలు మరియు రాత్రి వేళల్లో కనిపించే విధంగా (నైట్ విజన్) కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి
4. పనిచేయని సి.సి.టి.వి కెమెరాలను పునరుద్దించుకోవాలి. వాటికి సుమారు ఒక నెల పాటు రికార్డ్ ఉండే అయ్యే విధంగా డివిఆర్ లు ఏర్పాటు చేసుకోవాలి.
5. మీకు ఎవరిపైన అనుమానం ఉన్న,అపరిచిత వ్యక్తులు సమాచారం తెలిసిన సంబంధిత పోలీస్ వారికి వెంటనే తెలియచేయాలి.
6. నేరస్థులు దొంగతనం చేయుటకు ఉపయోగించే వస్తువులు అనగా ఇనుప రాడ్లు,స్క్రూ డ్రైవర్‌లాంటి ఇతర పరికరాలను దొంగలకు కనపడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.
7. మీ యొక్క నివాస స్థలాలు కాలనీలకు దూరంగా ఉన్నట్లయితే తప్పని సరిగా సీసీటివి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి మరియు పగలు వేళలో కొత్త వ్యక్తులు కనిపిస్తే పోలీస్ వారికి వెంటనే సమాచారం ఇవ్వాలి.
8. మీ ఇంటి నుండి ఎక్కువ రోజులు దూరంగా ఉండాల్సి వస్తే మి ఇంటి సమాచారాన్ని ఇరుగు పొరుగు వారి నుండి తెలుసుకోవాలి.
9. మీ ఇంటి వద్ద వృద్దులు,మహిళలు,పిల్లల ఉన్న సమయంలో "అపరిచితులు" వచ్చి చెప్పే సమాచారం నమ్మకండి.
10. మీ కాలనీల వాసులు " గస్తీ" తిరగడానికి కనీసం 25-40 సంవత్సరాల లోపు తెలివైన, నమ్మకమైన వ్యక్తులను మాత్రమే సెక్యూరిటీ ఏర్పాటు చేసుకోవాలి.
11. ఏప్పటికప్పుడు పోలీస్ వారికి అనుమానితుల మీద మరియు దొంగతనాలపై సమాచారం అందించి పోలీస్ వారికి సహకరించండి.
12. మీ సమీప పోలీస్ స్టేషన్ల యొక్క సేవలను మరియు డయల్ 100 ను సద్వినియోగం చేసుకొని దొంగతనాలు నివారణకు సహకరించగలరు.

# తెలంగాణ రాష్ట్ర మరియు నల్గొండ జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రామివృద్ధి సంస్థ సహకార సమాఖ్య లిమిటెడ్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి

**నల్లగొండ టౌన్, జనవరి 8(వార్తా వేదిక సూర్య):**
నల్గొండ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రామివృద్ధి సంస్థ సహకార సమాఖ్య లిమిటెడ్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గుత్తా అమిత్ రెడ్డి మాట్లాడుతూ..మీడియా మిత్రులకు, తెలంగాణ రాష్ట్ర మరియు నల్గొండ జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.
రైతు బరోసా పథకం క్రింద రైతులకు అందించే పెట్టుబడి సహాయాన్ని ఏడాదికి రూ.10,000/-నుండి రూ.12,000/- పెంచినందుకు గాను అలాగే భూమి లేని కౌలు రైతులకు కూడా ఏడాదికి రూ.12,000/- ఇస్తున్నందుకు గాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదములు తెలిపారు. డిండి ప్రాజెక్టు కొరకు 1800 కోట్ల రూపాయలు నిధులు క్యాబినేట్ మీటింగ్ లో విడుదల చేసిన ముఖ్యమంత్రి కి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి, ఆర్ %ఆ% బి శాఖ మంత్రి కోమటిరెడ్డి




వెంకటరెడ్డి కి ధన్యవాదములు..తెలిపారు. ఆర్ ఆర్ ఆర్ కొరకు విశేషంగా కృషి చేసి టెండర్ దశకు తెచ్చిన ఆర్ %ఆ% బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి ధన్యవాదములు తెలిపారు. బి ఆర్ యస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి ఈ రేసింగ్ ముఖ్యం , కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కు రైతన్నలను ఆదుకోవడం ముఖ్యం అన్నారు, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత బడ్జెట్ లో 30% అనగా ధాధపుగా రూ,,63000 కొట్లు రైతుల కొరకు ఖర్చు చేయడం జరిగిందని అన్నారు.బి ఆర్ యస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పుచేయాకపోతే కేసులకు ఎందుకు భయపడుతున్నారని , ఆయనకి నిద్రలో కూడా ఫార్ములా ఈ రేస్ కేసునే కలపడుతున్నట్లు ఉందని అన్నారు. చట్టం దృష్టిలో అందరూ సమానమే , అందుకే కేటీఆర్ పైన విచారణ జరుగుతుందని అన్నారు. ఈ మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అయితగాని స్వామి గౌడ్ నాగులవంచ వెంకటేశ్వర్ రావ్,దుబ్బ అశోక్ సుందర్, మునాసు వెంకన్న,మందడి మధుసూదన్ రెడ్డి, కంచరకుంట్ల గోపాల్ రెడ్డి, శ్రీరామ దాసు హరి కృష్ణ, చిలకరాజు శ్రీనివాస్, వలిశెట్టి మల్లయ్య, రెగట్టే సైదులు తదితరులు పాల్గొన్నారు.






# జిల్లా వ్యాప్తంగా సైబర్ జాగృక్త దివాస్

### అన్ని పోలీస్ స్టేషన్‌ల పరిదిలలో డిజిటల్ అరెస్టు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం..

**నల్లగొండ టౌన్, జనవరి 8(వార్తా వేదిక సూర్య):**
సైబర్ జాగృక్త దివాస్ కార్యక్రమంలో భాగంగా టి జి సి ఎస్ బి డైరెక్టర్ శిఖ గోయల్ ఐ.పి.ఎస్ ఆదేశానుసారం జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్‌ల పరిధిలో డిజిటల్ అరెస్టు నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రస్తుత పరిస్థితుల్లో ఎక్కువగా డిజిటల్ అరెస్టు పేరుతో సైబర్ మోసాలు జరుగుతున్నాయని తెలిపారు.

#### మోసం జరిగే విధానం

డిజిటల్ అరెస్ట్ అనే మోసం ఇటీవల దేశంలో పెద్ద ఆర్థిక నేరం గా మారింది. వాట్సాప్, స్కైప్ వంటి సోషల్ మీడియా ప్లాట్ ఫారమ్స్ ద్వారా ఈ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయి.
మోసగాళ్ళు బాధితులకి వీడియో కాల్ చేసి, ప్రభుత్వ దర్యాప్తు సంస్థల అధికారులుగా నటిస్తారు.
ఇటువంటి సందర్భాల్లో వ్యక్తి లేదా వారి సన్నిహిత కుటుంబ సభ్యులు మాదకద్రవ్యాల అక్రమ రవాణా లేదా మనీలాండరింగ్ వంటి నేర కార్యకలాపాలలో పాలుపంచుకున్నారని, అందువల్ల వారిని వీడియో కాల్‌ల ద్వారా అరెస్టు చేస్తున్నామని తప్పుగా




చెబుతారు.
డిజిటల్ అరెస్ట్ లో భాగంగా మీ పేరు మీద డ్రగ్స్, తప్పుడు పాస్పోర్టులు, నిషేధిత వస్తువులు వచ్చినట్టుగా చెబుతారు. ఒకవేళ మీరు అసలు నేను ఎలాంటివి ఆర్డర్ పెట్టలేదు అని వారితో చెప్పినా, వినరు.
మీపై ఎఫ్ఐఆర్లు నమోదయింది అరెస్టు వారెంట్ ఇష్యూ ఆయనది అని నకిలీపత్రాలను చూపించి మోసగాళ్లు బాధితులను బెదిరిస్తారు. చట్టపరంగా చిక్కుల్లో పడతారని మీకు చెబుతారు. ఈ విషయాన్ని మీరు నమ్మేలా చేస్తారు.
అరెస్టులు శిక్షల పడకుండా ఉండేందుకు బాధితులు బ్యాంక్ ఖాతాల నుంచి మోసగాల బ్యాంక్ ఖాతాలకు నగదు బదిలీ చేయించుకుంటారు అన్నారు.

#### జాగ్రత్త సూచనలు

ప్రభుత్వ సంస్థలు లేదా అధికారులు గాని బెదిరించటం, భయపెట్టడం చేయరు. వీడియో కాల్ల ద్వారా అరెస్టులు చేయరు. ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఇలాంటి మోసాలను నమ్మకూడదు.
అటువంటి కాల్స్ వస్తే నమ్మకండి, భయపడకండి. ముఖ్యంగా మీ వ్యక్తిగత వివరాలను చెప్పకండి.
సైబర్ క్రైమ్‌ని www.cybercrime.gov.in నందు లేదా 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కి ఫోన్ చేసి రిపోర్ట్ చెయ్యాలని తెలిపారు.

**క్లాసిఫైడ్స్**
వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రికలో ప్రకటనల కొరకు ఈ నంబర్‌లో
99853 89183 సంప్రదించండి..




మీ చిన్నారుల పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయాలనుకుంటే మా వార్తావేదిక సూర్య దినపత్రికలో కేవలం 650 రూ॥లకే ప్రచురించబడును.
వివరాలకు సెల్: 9985389183




సెల్: 9542092183, 9985389183
బస్టాండు దగ్గర, చౌటుప్పల్ మున్సిపాలిటి, జిల్లా. యాదాద్రి భువనగిరి.






## మైనార్టీల స్మశాన వాటిక పనులను పరిశీలించిన
# దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్

**దేవరకొండ జనవరి 8 న్యూస్ (వార్త వేదిక సూర్య):**
దేవరకొండ పట్టణ పరిధిలోని దర్గా ప్రక్కల మైనార్టీల స్మశాన వాటిక పనులను ప్రజా ప్రతినిధులు, మైనార్టీ నాయకులతో కలిసి పరిశీలించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా వైస్ చైర్మన్ రహాత్ అలీ మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యూనుస్ దేవరకొండ మండల పార్టీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి పట్టణ కౌన్సిలర్లు యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ మైనార్టీ నాయకులు,ఎలెక్ట్రిసిటీ కాంట్రాక్ట్ సంతోష్,యువ నాయకులు బాబు రామ్ నాయక్

## ఉపాధ్యాయ సంఘాలు వృత్తి నిబద్ధతతో
# ప్రభుత్వ పాఠశాల అభ్యున్నతి కృషి చేయాలి

**- కొండమల్లేపల్లి మండల విద్యాధికారి ఆర్ నాగేశ్వర్ రావు**

**దేవరకొండ జనవరి 8 న్యూస్, (వార్త వేదిక సూర్య):**
ఉపాధ్యాయుల సంఘాలు వృత్తినీబద్ధతతో ప్రభుత్వ పాఠశాల అభ్యున్నతికి కృషి చేయాలని కొండమల్లేపల్లి విద్యాధికారి నాగేశ్వరరావు ఉపాధ్యాయులను కోరారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం TPUS నూతన సంవత్సర క్యాలెండర్ను 20 25 ని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించారు. ఉపాధ్యాయులు విద్యార్థులను భావి భారత



పౌరులుగా తయారు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కట్టెబోయిన శ్రీనివాస్ యాదవ్, తపస్ కొండ మల్లేపల్లి మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు కొమిరే సైదులు, బద్దెల అంజయ్య సంఘ బాధ్యులు సరస్వతి శోభారాణి,వసుంధర, ఆంజనేయులు, శ్రీధర్, వరలక్ష్మి, మానస జ్యోతి శ్రీకాంత్ రెడ్డి,పరమేష్, గీతాంజలి, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఎస్ఎఫ్ఐ సభ్యత్వం నేరడగోమ్ము ఆదర్శ కస్తూర్బా గిరిజన
# ఆశ్రమ పాఠశాలలో ఎస్ఎఫ్ఐ కమిటీ

**దేవరకొండ జనవరి 8 న్యూస్, (వార్త వేదిక సూర్య):**
ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నేరేడుగొమ్మ మండల కేంద్రంలో ఆదర్శ పాఠశాల,కస్తూర్బా గాంధీ, గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఎస్ఎఫ్ఐ సభ్యత్వం




నిర్వహించి ఆదర్శ పాఠశాలలో కళాశాల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రామావత్ లక్ష్మణ్, బుడిగ వెంకటేష్, రామావత్ చరణ్, సంతోష్, వినోద్, యోగి, సరిత, కళావతి,నికిత, అంజలి, మహేశ్వరీ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## రామోజీ ఫిలిం సిటీకి
# స్టడీ టూర్‌కు వెళ్లిన విద్యార్థులు

**నల్లగొండ టౌన్, జనవరి 8(వార్తా వేదిక సూర్య):**
మర్రిగూడ మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాల దామెర భీమన్పల్లి విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు స్టడీ టూర్ (విద్యా వైజ్ఞానిక యాత్ర)లో భాగంగా బుధవారం రామోజీ ఫిలిం సిటీకి వెళ్లారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఉదావత్ లచ్చి రామ్ మాట్లాడుతూ... రామోజీ ఫిలిం సిటీ అనేది ఒక అద్భుత కళాఖండం అనీ,అన్ని రకాల ఎలిమెంట్స్ ఉన్నాయని,ముఖ్యంగా సినిమా మేకింగ్, లేజర్ షో, స్టంట్, బాహుబలి సెట్టింగ్ పిల్లలకు ఆకట్టుకున్నాయి అనీ అన్నారు.ఈ స్టడీ టూర్ లో ప్రధానోపాధ్యాయులు ఉదావత్ లచ్చిరామ్ ఉపాధ్యాయులు వై.మంజులత,కొండ శ్రీనివాస్,మీనా, అమీనా మరియు విద్యార్థులు పాల్గొన్నారు.









# డబల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర పెండింగ్లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి**

**3వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు**

**నల్లగొండ టౌన్, జనవరి 8(వార్తా వేదిక సూర్య):**
నల్గొండ పట్టణంలో నిర్మించిన 552 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర మౌలిక సదుపాయాలు కల్పించి వెంటనే లబ్ధిదారులకు స్వాధీనం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పెదగడియారం సెంటర్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధన కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు 3 వ రోజు కొనసాగాయి. దీక్షా శిబిరానికి హాజరైన వీరారెడ్డి మాట్లాడుతూ.. మొత్తం జిల్లా వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ హయాంలో, ప్రతిష్టాత్మకంగా నిర్మాణం చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను 8 సంవత్సరాలు గడుస్తున్న. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా అటు నాయకులకు ఇటు అధికారులకు పేద ప్రజలకు ఇవ్వడానికి వాళ్లకు చేతులు రావట్లేదని అన్నారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం చోద్యం చేస్తున్నారని ఆరోపించారు. మంజూరు చేసి, ఇప్పటివరకు 3500 ఇండ్లు మాత్రమే వివిధ స్థాయిలో నిర్మాణం జరిగిందని. ఉదాహరణకు నల్లగొండ పట్టణంలో 552 ఇల్లు నిర్మాణం చేసి నల్లగొండ పట్టణంలో లాటరీ ద్వారా గుర్తించిన పేదలకు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర పెండింగ్లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేసి జనవరి 26 నాటికి పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

**డివైఎఫ్ఐ మద్దతు**

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధనా కమిటీ చేస్తున్న రిలే నిరాహార దీక్షా శిబిరానికి డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, నలగొండ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పాలాది కార్తిక్, గుండాల నరేష్, ఉపాధ్యక్షులు మహేష్ పాల్గొని మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం , పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ ,అద్దంకి నరసింహ, పాక లింగయ్య, ఊట్కూరి మధుసూదన్ రెడ్డి, కోట్ల అశోక్ రెడ్డి డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధనా పోరాట కమిటీ కన్వీనర్ అవుట రవీందర్ కో కన్వీనర్ గంజి నాగరాజు లబ్ధిదారులు సుజాత, నగీన, విజయలక్ష్మి ,అన్నపూర్ణ, రజిత, కల్లూరు లక్ష్మి, సుల్తాన్ రవీంద్రమ్మ ,శివకుమారి, ప్రభాకర్, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత క్యాలెండర్‌ను ఆవిష్కరించిన చేనేత జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ద్వారక్

**నల్లగొండ టౌన్, జనవరి 8(వార్తా వేదిక సూర్య):**
చేనేత వృత్తులు ప్రతిబింబించే విధంగా అందమైన మల్టీకలర్లో చేనేత కార్మిక సంఘం 2025 క్యాలెండర్ తీసుకురావడం అభినందనీయమని చేనేత జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ద్వారక్ అన్నారు.

బుధవారం తెలంగాణ చేనేత కార్మిక సంఘం ముద్రించిన 2025 క్యాలెండర్ ను ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ తో కలిసి చేనేత జౌళి శాఖ కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్ ద్వారక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేనేత వృత్తులు ప్రతిబింబించే విధంగా మగ్గం , సాంచ, ఆసు ,పంటే, రాట్నం, లడీలు, తదితర చిత్రాలు మరియు ఆ సంఘం చేసిన పోరాటాల చిత్రాలను ముద్రించి నేటి తరానికి అందించడం జరిగిందని అన్నారు. వృత్తులు కోల్పోతున్న ఈ



తరుణంలో వృత్తి రక్షణ వృత్తిదారుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు వివిధ రకాల స్కీములు పెట్టి పనిచేస్తున్నాయని అన్నారు. తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ మాట్లాడుతూ.. సంఘం ఆధ్వర్యంలో చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని రుణాలు మాఫీ చేయాలని అనేక పోరాటాలు చేశామని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటిందని చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందని ఆరోపించారు. అప్పుల బాధతో చేనేత పవర్ లూమ్ కార్మికులు సంవత్సర కాలంలోనే 27 మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి చేనేత బీమా, చేనేత మిత్ర, త్రిఫ్ట్ ఫండ్, బట్టల కొనుగోలు తదితర పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో చేనేత జోలి శాఖ డిఓ ప్రసాద్ ఎడిఓ గోపాల్ చేనేత పవర్ లూమ్ కార్మిక సంఘాల నాయకులు గంజి నాగరాజు ఏల శ్రీనివాస్ గడ్డం దశరథ , కర్నాటి శ్రీరంగం తదితరులు పాల్గొన్నారు.

# అడిషనల్ ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**దేవరకొండ జనవరి 8 న్యూస్, (వార్తా వేదిక సూర్య):**
దేవరకొండకు నూతనంగా వచ్చిన అడిషనల్ ఎస్పి పి మౌనిక ఐఏఎస్ మేడం గారిని బుధవారం రోజున స్థానిక కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేయడం జరిగింది. అనంతరం దేవరకొండ నియోజకవర్గంలోని దళితులపై వివక్షత, దళితులపై దాడులు విపరీతంగా జరుగుతున్నాయని మరియు ఈ మధ్యకాలంలో దళిత యువకులు ఎక్కువగా దాడులకు గురివుతున్నారని, అవమానాలకు ప్రాణాలు సైతం పోతున్న సందర్భాలు నియోజకవర్గం పరిధిలో జరుగుతున్నాయి అని అడిషనల్ ఎస్పీ పి మౌనిక మేడమ్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది మేడం సానుకూలంగా స్పందించి చెప్పిన వాటి గురించి త్వరలోనే కచ్చితంగా వాటి మీద నిగా పెట్టి తెలుసుకునే కార్యక్రమం చేపడతానని, ఎవ్వరు అలాంటి చర్యలు పాల్పడిన వారిపై చట్టపరమైనా, కఠినమైన చర్యలు ఉంటాయని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ దళిత నాయకులు, న్యాయవాది ఎర్ర కృష్ణ జాంభవ్, చందంపేట మండల అధ్యక్షులు



అందుగుల సైదులు, దేవరకొండ మండల అధ్యక్షులు కొమ్ము ఉదయ్, చందంపేట మండల నాయకులు చాట్ల ప్రశాంత్ దేవరకొండ మండల నాయకులు ఎర్ర విజయ్, ఎర్ర సైదులు, గందు నాగేంద్ర, ఎర్ర అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నేనావత్ ప్రవీణ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ జనవరి 8 (వార్త వేదిక సూర్య):**
దేవరకొండ మండల పరిధిలోని అచ్చమ్మ కుంట తండా గ్రామానికి చెందిన నేనావత్ ప్రవీణ్ గారు మరణించిన విషయం తెలుసుకొని మంగళవారం నాడు అచ్చమ్మ కుంట తండా గ్రామంలోని వారి స్వగృహంలో నేనావత్ ప్రవీణ్ భౌతిక కాయాన్ని నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,భరోసా కల్పించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

అనంతరం ఇటీవల కాలంలో మరణించిన ముదిగొండ గ్రామానికి చెందిన అపనల నర్సింహా గారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. వారితో పాటు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు లోకాసాని శ్రీధర్ రెడ్డి,యువజన కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు



కిన్నెర హరికృష్ణ, మాజీ ఎంపీటీసీ జీవన్, చెన్నయ్య చారి, మాజీ సర్పంచ్ సత్యం,నార్య నాయక్, శంకర్ నాయక్, లక్ష్మణ్ నాయక్,రంగయ్య గౌడ్, మీడియా జిల్లా కన్వీనర్ ఎర్ర బాలు, ఉప సర్పంచ్ పద్మ యాదయ్య, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చరణ్,యువ నాయకులు రవి నాయక్,బాబు రామ్ నాయక్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతంలో హ్యాండ్‌బాల్ శిక్షణ శిబిరాన్ని నిర్వహించడం హర్షదాయకం

**మండల అభివృద్ధి అధికారి జ్ఞాన ప్రకాష్ రావు**

**నల్లగొండ టౌన్, జనవరి 8(వార్తా వేదిక సూర్య):**
కట్టంగూరు మండలంలోని చెరువు అన్నారం హై స్కూల్ గ్రౌండ్ లో ఉమ్మడి నల్లగొండ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న జూనియర్ బాలుర హ్యాండ్ బాల్ జట్టు శిక్షణ శిబిరాన్ని మండల అభివృద్ధి అధికారి పి జ్ఞాన ప్రకాష్ రావు సందర్శించారు. జట్టులోని క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడాకారులకు పౌష్టిక ఆహారాన్ని అందించడంలో భాగంగా, క్రీడాకారులకు పాలు, పండ్లు, గుడ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతంలో ఇటువంటి శిక్షణా శిబిరాన్ని నిర్వహించడం





చాలా హర్షదాయకమని, ఈ నెల18 నుండి 20 వరకు కరీంనగర్ లో జరిగే రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి నల్లగొండ జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని వారు క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చింతకాయల పుల్లయ్య, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పాదూరి రామ్మోహన్ రెడ్డి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు కోటిలింగం, నగేష్, లింగయ్య, సంపత్ కుమార్ మంగ మరియు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## సొంత గూటికి చేరిన కృష్ణారెడ్డి

**దేవరకొండ జనవరి 8 న్యూస్, (వార్తా వేదిక సూర్య):**
దేవరకొండ నియోజకవర్గం గుడిపల్లి మండల పరిధిలోని కోదండపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణ రెడ్డి మూడు రోజుల క్రితం బిఆర్ఎస్ పార్టీ లో చేరినాడు మళ్లీ టిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినాడు ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాప నాయక్, చిత్రియాల మాజీ సర్పంచ్ రంగయ్య గౌడ్, యువజన కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, హన్మ రెడ్డి,వెంకటేశ్వర్ రెడ్డి,సంతోష్ రెడ్డి,అంజి రెడ్డి, సైది రెడ్డి,వెంకట్ నర్సింహా రెడ్డీ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పిఎసి చైర్మెన్ కెసి వేణుగోపాల్‌కు ఘన స్వాగతం పలికిన సిఎం రేవంత్ రెడ్డి

**సికింద్రాబాద్,జనవరి 08 (వార్త వేదిక సూర్య):**
గాంధీభవన్ లోని బుధవారం పిఎసి మీటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కెసి వేణు గోపాల్ పాల్గొని పలు అంశాల పై చర్చించారు. ఆయనకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం ఆర్థిక శాఖ మాత్యులు భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, అంజన్ కుమార్ గౌడ్, కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీగణేష్ తో కలసి పాల్గొని ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువకులు పాల్గొన్నారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## చాంద్ పాషాను ఘనంగా సన్మానించిన గట్టుప్పల మండల మైనార్టీ నాయకులు

**చౌటుప్పల్, జనవరి 08 (వార్త వేదిక సూర్య):** నూతనంగా నియమితులైన చౌటుప్పల్ మండల ప్రధాన కార్యదర్శిగా చాంద్ పాషా ను గట్టుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ సేవాదళ్ అధ్యక్షులు మొహమ్మద్ అబ్బాస్ మరియు మైనార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో మైనార్టీ నాయకులు అబ్దుల్ ఖదీర్ మహమ్మద్ ఆరిఫ్ మొహమ్మద్ నహీం మొహమ్మద్ ఇసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## సిక్లీగర్ సేవాసంఘం జిల్లా నూతన కార్యవర్గం

**చౌటుప్పల్, జనవరి 08 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సిక్లీగర్ సేవా సంఘం సభ్యులు చౌటుప్పల్ పట్టణంలో బుధవారం సిక్లీగర్ రిలేషన్ ఆఫీసర్ సతీ సంత్ సింగ్ అధ్యక్షతన సమావేశమై జిల్లా నూతన కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షునిగా బోండ్



సంషేర్ సింగ్ (చౌటుప్పల్), ఉపాధ్యక్షులుగా టాండ్ పూల్ సింగ్ (భువనగిరి), బోండ్ బల్బీర్ సింగ్ (వలిగొండ), ప్రధాన కార్యదర్శిగా జూన్ ధర్మేందర్ సింగ్ (చౌటుప్పల్), సహాయ కార్యదర్శిలుగా టాంక్ రాంసింగ్ (చౌటుప్పల్), బొండ్ కిరణ్ సింగ్ (వలిగొండ), కోశాధికారిగా టాంక్ లక్ష్మణ్ సింగ్ (చౌటుప్పల్), కార్యవర్గ సభ్యులుగా బొండ్ జగజీత్ సింగ్ (చౌటుప్పల్), టాంక్ ఫరీత్ సింగ్ (చౌటుప్పల్), బొండు సత్ నాంసింగ్ (వలిగొండ) ఎన్నికైనట్లుగా ఎన్నికల అధికారి సంత్ సింగ్ తెలిపారు.

## బౌద్ధనగర్ డివిజన్‌లో రేపు జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి పర్యటన




**సికింద్రాబాద్, జనవరి 08 (వార్త వేదిక సూర్య):** రేపు అనగా తేది 09/1/2025 ఉదయం 07:30 గంటలకు సెయింట్ అల్బాన్స్ స్కూల్ కౌసర్ మాజిద్ నుంచి తెలంగాణ జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి పర్యటన ప్రారంభం కానుంది. కావున ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళలు యువకులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని స్థానిక కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ కంది శైలజ శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు.

## మొయినాబాద్ మండలంలోని గ్రామాలను మున్సిపాలిటీల్లో కలపవద్దు


**- ఆయా గ్రామాల ప్రజలు, నాయకులు**

**మొయినాబాద్, జనవరి 08 (వార్త వేదిక సూర్య):** మొయినాబాద్ ను మున్సిపాలిటీలో కలపవద్దు అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యకు ఎనిమిది గ్రామ పంచాయతీల నాయకులు, ఆయా గ్రామస్తులు విన్నవిస్తు వినతిపత్రాన్ని అందజేశారు. బుధవారం చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య కార్యాలయంలో అజీజ్ నగర్, హిమాయత్ నగర్, ఎన్కెపల్లి, చిలుకూరు పెద్ద మంగళారం మొయినాబాద్ సురంగల్ ఆయా గ్రామాల ప్రజలు మా గ్రామాలను మున్సిపాలిటీ చేయవద్దు



అంటూ ఎమ్మెల్యే కాలే యాదయ్యకు వినతిపత్రాన్ని అందజేశారు. మున్సిపాలిటీ వద్దు గ్రామ పంచాయతీలే ముద్దు గ్రామస్తుల్లో మున్సిపాలిటీ అనే పేరే లేదని అందుకే గ్రామ పంచాయతీలే గ్రామాల అభివృద్ధికి నిదర్శమని పేర్కొంటూ తెలియజేశారు. మున్సిపాలిటీగా మార్చడంతో గ్రామాలు తీవ్రంగా నష్టపోతాయని ఆయన దృష్టికి తీసుకువచ్చి వివరించారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు గ్రామానికి చెందిన బిజెపి నాయకుడు గరుగురాజు ముదిరాజ్, జగన్మోహన్ రెడ్డి , అశోక్ యాదవ్, రాములు, సుధాకర్ , రాజు, తదితరులు పాల్గొన్నారు.






## విద్యార్థులను ఉన్నత స్థాయికి తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉన్నది :ఎంఈఓ గురువారావు

**చౌటుప్పల్, జనవరి 08 (వార్త వేదిక సూర్య):** విద్యార్థులను ఉన్నత స్థాయికి తీర్చిదిద్ది బాధ్యత ఉపాధ్యాయులపై ఉన్నదని చౌటుప్పల్ ఎంఈఓ గురువారావు అన్నారు.

చౌటుప్పల్ మండలంలోని జడ్పీహెచ్ఎస్ ఆరెగూడెం పాఠశాలలో బుధవార మద్రు జగదీశ్వర్ రావు గణిత శాస్త్ర ఉపాధ్యాయులు ఉద్యోగ విరమణ సన్మానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం మాట్లాడుతూ 30 సం. లు గణిత ఉపాధ్యాయునిగా పని చేసి ఎందరో విద్యార్థులను ఉన్నత స్థాయికి తీర్చిదిద్దారని ఆయన




తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంఎన్ఓ నర్సింగ రావు, జిహెచ్ఎం శ్రీనివాస్ రెడ్డి, జిహెచ్ఎం శ్రీనివాస్, జిహెచ్ఎం యాదగిరి రెడ్డి, నాయకులు నర్సింహ రెడ్డి, శెట్టి, శ్రీనివాస్. జంగయ్య, ఐ. శ్రీనివాస్, బత్తుల దశరథ. టి భిక్షపతి. పాఠశాల ఉపాధ్యాయులు ఎన్. శంకర్. ఆర్. నగేష్. కె రామలింగయ్య. కె శ్వేత. పి విజయ్ ప్రతాప్. s.నర్సిరెడ్డి జి హెచ్ ఎం. కె వేణుగోపాల్ మరియు సిహెచ్ కవిత, లింగస్వామి. ఏ ఏ పీ ఎస్. చైర్మన్ అనిత తదితరులు పాల్గొన్నారు.

## నేడు గో సంరక్షణ మహా పాదయాత్ర పున ప్రారంభం

**- బాలకృష్ణ గురుస్వామి**

**చౌటుప్పల్, జనవరి 08 (వార్త వేదిక సూర్య):** గో సంరక్షణ మహా పాదయాత్ర ఈనెల తొమ్మిదవ తేదీ ఉదయం 8:30 గంటలకు సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయం నుండి పున ప్రారంభించడం జరుగుతుందని పాదయాత్ర నిర్వాహకులు బాలకృష్ణ గురుస్వామి తెలిపారు. ఈ కార్యక్రమం శ్రీ సత్యదేవ అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ, చౌటుప్పల్ మండలం గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో పాదయాత్ర కార్యక్రమం నిర్వహిస్తున్నారు. పాదయాత్ర నిర్వాహకులు బాలకృష్ణ గురుస్వామి బుధవారం



మాట్లాడుతూ గత నెల 25వ తేదీన చౌటుప్పల్ పట్టణానికి గో సంరక్షణ మహా పాదయాత్ర వచ్చిన సందర్భంలో నేను అనారోగ్యంతో కొంత అస్వస్థత చెందిన సందర్భంలో చౌటుప్పల్ కింగ్స్ హాస్పిటల్ లో వైద్య చికిత్స తీసుకొని తదుపరి శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం చౌటుప్పల్ లో విశ్రాంతి తీసుకోవడం జరిగిందన్నారు. ఆరోగ్యం మెరుగు పడడం వల్ల తిరిగి పాదయాత్ర పున ప్రారంభిస్తున్నట్లుగా బాలకృష్ణ గురుస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో గోరక్షణ సంఘాలు, వివిధ హిందూ సంఘాలు, మహిళలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని బాలకృష్ణ గురుస్వామి కోరారు.

## మిషన్ భగీరథ తాగు నీటి సరఫరాకు 3 రోజులు అంతరాయం

**చౌటుప్పల్, జనవరి 08 (వార్త వేదిక సూర్య):** చౌటుప్పల్ - వలిగొండ రహదారి ప్రధాన కూడలిలో జరుగుతున్న అభివృద్ధి పనుల వల్ల ఈనెల 9, 10, 11 తేదీలలో మంచినీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి లక్ష్మీనారాయణ తెలిపారు. మరమ్మతులలో భాగంగా వర్కట్ పల్లి, తాళ్లసింగారం, నేలపట్ల, చిన్నకొండూరు ఉపరితల (ఓహెచ్ బీఆర్) లకు సరఫరా చేసే పైపులైన్ మరమ్మతుల కారణంగా నీటి సరఫరాకు మూడు రోజులు అంతరాయం జరుగుతుందన్నారు. చౌటుప్పల్ మండలంలోని ఆరేగూడెం, కాట్రేవు, పంతంగి, గుండ్లబావి, రెడ్డిబావి, తుంబావి, సైదాబాద్, అంకిరెడ్డిగూడెం, జిల్లెడుచెల్క, ఎస్.లింగోటం, జైకేసారం, అసోనిగూడెం, చౌటబావిగూడెం, పెద్దబావిగూడెం, నేలపట్ల, కుంట్లగూడెం, మందొల్లగూడెం, తూర్పుగూడెం, సింగరాయ చెరువు, చిన్నకొండూరు రామసముద్రంబావి, పెద్దకొండూరు, నక్కల గూడెం, తంబల్లోనిబావి, గుడ్డోనిబావి, వెంకటబావి, మసీదు గూడెం, శేరీల తదితర 28 గ్రామాలకు నీటి సరఫరాలో అంతరాయం జరుగుతుందని, సంబంధిత గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రత్యమ్నాయ ఏర్పాట్లు చేసుకొని నీటి సరఫరాకు అంతరాయం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మిషన్ భగీరథ ఈఈ లక్ష్మీనారాయణ తెలిపారు.



## నిజాలను నిర్భయంగా వ్రాయడంలో క్యూ న్యూస్ ముందుంటుంది

**క్యూ న్యూస్, శనార్తి తెలంగాణ క్యాలెండరు ఆవిష్కరణలో జిల్లా కలెక్టర్ హనుమంత రావు**

**భువనగిరి,జనవరి 08 (వార్త వేదిక సూర్య):** నిజాలను నిర్భయంగా వ్రాయడంలో క్యూ న్యూస్, శనార్తి తెలంగాణ పత్రిక ముందుంటుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ వి హనుమంత రావు అన్నారు.

క్యూ న్యూస్ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండరు బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ హనుమంత రావు, అదనపు రెవిన్యూ కలెక్టర్ వీరా రెడ్డిలు ఆవిష్కరించారు.


ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలను వెలుగులోకి తీసుకొస్తూ వాటి పరిష్కారానికి క్యు న్యూస్ ఎంతగానో కృషి చేస్తూందన్నారు.




ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడి శ్యామ్ సుందర్, క్యూ న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ బొల్లోజు సందీప్ కుమార్, స్థానిక రిపోర్టర్ లు సిద్దరాములు, పురుగుల మల్లేష్, దబెట్టి దయానందం, ధరవత్ రాజు నాయక్, గుర్రాల నాగరాజు, గుండా సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగుల డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ


**చౌటుప్పల్, జనవరి 08 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం చౌటుప్పల్ మండల శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత్సరం పెన్షనర్ డైరీ, క్యాలెండర్, టేబుల్ క్యాలెండర్ లను డివిజనల్ సబ్ ట్రెజరీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఏటిఓ కృష్ణమోహన్, ఎస్ టి ఓ శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ మల్లికార్జున్ ల చేతుల మీదుగా ఆవిష్కరించారు. రిటైర్డ్ ఉద్యోగులు కార్యాలయ సిబ్బంది కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి డైరీ, క్యాలెండర్లను అందజేశారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండల ప్రధాన కార్యదర్శి కానుగుల వెంకటయ్య మాట్లాడుతూ పెన్షనర్లకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని, లైఫ్ సర్టిఫికెట్, ఇన్కమ్ టాక్స్ సంబంధించిన విషయాలలో సహకరిం చాలని కోరారు. ఈ కార్యక్రమములో సంగం జిల్లా కార్యదర్శి భీమిడి మోహన రెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు ఎం రాజయ్య, ఎండి రజాక్, బాతరాజు ఆగయ్య, బి బుచ్చయ్య, ఎన్ కృష్ణయ్య, ఎస్ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.




## సిటిజెన్ సభ్యులతో కలసి ముచ్చటించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

**ఎల్ బి నగర్, జనవరి 08 (వార్త వేదిక సూర్య):** హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి బుధవారం మార్నింగ్ వాక్ లో భాగంగా డివిజన్ లోని రాఘవేంద్ర కాలనీలో కమ్యూనిటీ హాల్ వద్ద సీనియర్ సిటిజెన్ సభ్యులతో కలసి కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా వారు కాలనిలోని సమస్యలను తెలుసుకున్నారు.ఈ సమావేశంలో మల్లారెడ్డి, వెంకట్ రెడ్డి, హరినాథ్ బాబు, రామ్ రెడ్డి కాలనీవాసులు పాల్గొన్నారు.





# "గాలి ఊయలలో" జీవా..రాశిఖన్నా

ఫాంటసీ-హారర్-థ్రిల్లర్ విజువల్ మాస్టర్ పీస్ అగాతియా ఫస్ట్ సింగిల్ గాలి ఊయలలో రిలీజ్ చేశారు మేకర్స్. ఇది సంగీత, సినీ ప్రేమికులకు మరపురాని అనుభూతిని కలిగిస్తుంది. మాస్ట్రో యువన్ శంకర్ రాజా స్వరపరిచిన ఈ ట్రాక్ అద్భుతమైన విజువల్స్‌తో పాటు 2025లో బిగ్గెస్ట్ చిత్రాలలో ఒకటిగా నిలుస్తుందని వాగ్దానం చేసే మెలోడీలను బ్లెండ్ చేసింది. గాలి ఊయలల్లో మిస్టరీ, ఎమోషన్స్ ఎసెన్స్ ని అందిస్తోంది. ఇళయరాజా సిగ్నేచర్ పియానో పీస్‌తో ప్రారంభమైన ఈ పాట, మరుపురాని అనుభూతిని అందిస్తూ, ఒక సోల్ ఫుల్ మెలోడీగా అలరిస్తోంది. యువన్ శంకర్ రాజా, మెలోడీలలో మాస్టర్, శ్రోతలను లోతుగా ఆకట్టుకునే పాటని రూపొందించారు. శ్రీధర్ మాస్టర్ కొరియోగ్రఫీ, దీపక్ కుమార్ పాడి అందించిన ఉత్కంఠభరితమైన సినిమాటోగ్రఫీ ఈ పాటను విజువల్ ట్రీట్‌గా నిలిపాయి.

దర్శకుడు, పాటల రచయిత పా.విజయ్ మాట్లాడుతూ "ఈ పాట కేవలం మెలోడీ కాదు-ఇది ఒక ప్రయాణం. ఇది ఇళయరాజాను బీథోవెన్‌ల ప్రతిభను కలిగి ఉండాలని నేను కోరుకున్నాను. నేను ఈ ఐడియాను యువన్‌కి అందించగా, అతను కేవలం 10 నిమిషాల్లో మ్యాజిక్ సృష్టించాడు. ఇది టైమ్‌లెస్ ట్యూన్‌లు, మోడ్రన్ సెన్సిబిలిటీల సమ్మేళనం' అన్నారు. యువన్ శంకర్ రాజా తన అనుభవం గురించి చెబుతూ.. "పా.విజయ్‌తో కలిసి పనిచేయడం ఎప్పుడూ ప్రత్యేకమే. మేము కలిసి 300 పాటలకు పైగా పని చేసాము. గాలి ఊయలలో మా నాన్నగారి పియానో పీస్ , బీథోవెన్ ట్యూన్‌ను చేర్చడం గురించి అతను చెప్పినప్పుడు, నేను థ్రిల్ అయ్యాను. ఇది నా అత్యుత్తమ మెలోడీలలో ఒకటి అని నేను నిజంగా నమ్ముతున్నాను.'అన్నారు




# శివకార్తికేయన్ లాంచ్ చేసిన కింగ్‌స్టన్

నేషనల్ అవార్డ్ విన్నింగ్ కంపోజర్, ట్యాలెంటెడ్ యాక్టర్ జివి ప్రకాష్ కుమార్ కంటెంట్-బేస్డ్ మూవీ 'కింగ్స్టన్'లో హీరోగా నటిస్తున్నారు. ఈ సినిమా ఫస్ట్‌లుక్‌ని స్టార్ హీరో శివకార్తికేయన్ లాంచ్ చేశారు. ఫస్ట్ లుక్ సినిమాపై క్యూరియాసిటీని పెంచింది. జీ స్టూడియోస్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ ఉమేష్ కె.ఆర్.బన్సాల్ మాట్లాడుతూ.."ప్రేక్షకులకు ప్రత్యేకమైన, ఆకట్టుకునే కథలను అందించడంలో మా నిబద్ధతకు కింగ్స్టన్ నిదర్శనం. జివి ప్రకాష్ కుమార్ అద్భుతమైన ప్రతిభ, విజన్ గల టీంతో, ఈ ఫాంటసీ అడ్వెంచర్ సముద్రపు నేపథ్యాలు వీక్షకులను ఆకట్టుకునేలా వుంటుంది" అన్నారు. కొత్త దర్శకుడు కమల్ ప్రకాష్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో జివి ప్రకాష్, దివ్య భారతి లీడ్ రోల్స్ పోషించారు, ఇందులో 'మెర్కు తొడార్చి మలై' ఫేమ్ ఆంటోని, చేతన్, కుమారవేల్, & సాబు మోహన్‌లతో పాటు పలువురు కీలక పాత్రలు పోషిస్తున్నారు. గోకుల్ బెనోయ్ సినిమాటోగ్రఫీ అందిస్తున్న ఈ చిత్రానికి జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. ధివేక్ ఈ చిత్రానికి డైలాగ్స్ రాశారు. ఎడిటింగ్ పనులను శాన్ లోకేష్ పర్యవేక్షిస్తుండగా, ఆర్ట్ డైరెక్టర్‌గా ఎస్.ఎస్.మూర్తి పనిచేస్తున్నారు. హారర్-అడ్వెంచర్ జానర్‌కి చెందిన ఈ చిత్రానికి దిలీప్ సుబ్బరాయన్ మైండ్ బ్లోయింగ్ యాక్షన్ సీక్వెన్స్‌లకు కొరియోగ్రఫీ చేశారు, దీనిని జీ స్టూడియోస్, పారలల్ యూనివర్స్ పెద్ద కాన్వాస్‌పై నిర్మించాయి. దినేష్ గుణ క్రియేటివ్ ప్రొడ్యూసర్.

# గ్రిప్పింగ్ యాక్షన్ 'గుడ్ బ్యాడ్ అగ్లీ' ఎప్పుడంటే?

ప్రముఖ పాన్-ఇండియా నిర్మాణ సంస్థల్లో ఒకటైన మైత్రీ మూవీ మేకర్స్, కోలీవుడ్ సూపర్ స్టార్ అజిత్ కుమార్ తో వారి అప్ కమింగ్ మల్టీ లింగ్వెల్ వెంచర్ 'గుడ్ బ్యాడ్ అగ్లీ' ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. అధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహించిన ఈ హైప్రొఫైల్ ప్రాజెక్ట్ ఇప్పటికే పోస్టర్‌లతో అభిమానులతో పాటు సినీ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. మైత్రీ మూవీ మేకర్స్ తమిళ చిత్రసీమలోకి ప్రవేశిస్తున్నందున, ఈ స్టార్-స్టడెడ్ ప్రాజెక్ట్ కోసం అంచనాలు భారీగా ఉన్నాయి, ఇది గ్రిప్పింగ్ యాక్షన్, ఆకట్టుకునే డ్రామా బ్లెండ్ గా వుంటుంది. అజిత్‌ని క్రేజీ అవతార్‌లో చూడటానికి అభిమానులు ఎదురు చూస్తు న్నారు. మేకర్స్ సినిమా రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేశారు. ఏప్రిల్ 10, 2025న విడుదలవుతున్న ఈ చిత్రం వేసవిలో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్‌గా నిలిచింది. రిలీజ్ డేట్ పోస్టర్‌లో, అజిత్ సాల్ట్ అండ్ పెప్పర్ లుక్‌లో అదరగొట్టారు. చేతిలో తుపాకీతో సోఫాలో కూర్చున్న అతను, ఇంటెన్సిటీ, సస్పెన్స్‌తో కూడిన పెర్ఫార్మెన్స్ అందిస్తానని హామీ ఇచ్చారు. మార్క్ ఆంటోని విజయం తర్వాత, స్టైలిష్ యాక్షన్ థ్రిల్లర్‌లను రూపొందించడంలో నైపుణ్యం కలిగిన దర్శకుడు అధిక్ రవిచంద్రన్, అజిత్ కుమార్‌ను మల్టీ -లేయర్డ్ పాత్రలో చూపించబోతున్నారు.



# ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ మూడవ ఎడిషన్‌కు సిద్ధం

## డబ్ల్యూపీఎల్ వేదికలను షార్ట్‌లిస్ట్ చేసిన బీసీసీఐ

ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ రెండు సీజన్లు పూర్తయ్యాయి. ఇప్పుడు ఇది మూడవ ఎడిషన్‌కు సిద్ధమైంది. 2025 కోసం వేలం ప్రక్రియ పూర్తయింది. ఇప్పుడు టోర్నీ ప్రారంభం కావడమే ఆలస్యం. వేలం తర్వాత, బీసీసీఐ కూడా డబ్ల్యూపీఎల్ వేదికలను షార్ట్‌లిస్ట్ చేసినట్లు తెలుస్తోంది. తాజా నివేదిక ప్రకారం, ఈ టోర్నమెంట్ ఫిబ్రవరి 6 లేదా 7 నుంచి ప్రారంభమవుతుంది. ఈసారి బరోడా, లక్నోలలో మ్యాచ్‌లు ఆడవచ్చు. అయితే తేదీ, వేదికపై బీసీసీఐ ఇంకా ఎలాంటి అధికారిక



సమాచారాన్ని పంచుకోలేదు. బీసీసీఐ, డబ్ల్యూపీఎల్ మూడవ సీజన్ కోసం బరోడా, లక్నోలను షార్ట్‌లిస్ట్ చేసింది. టోర్నీని నిర్వహించేందుకు యూపీ క్రికెట్ అసోసియేషన్, బరోడా క్రికెట్ అసోసియేషన్‌తో చర్చలు ప్రారంభించింది. త్వరలో ఈ రెండు నగరాలను కూడా భారత బోర్డు అధికారికంగా వేదికలుగా ప్రకటించనుంది. నివేదిక ప్రకారం, డబ్ల్యూపీఎల్ రెండవ దశ బరోడాలో ప్లాన్ చేసింది. టోర్నమెంట్ చివరి మ్యాచ్ మార్చి 8 లేదా 9 న ఆడవచ్చు. బరోడా దీనికి ఆతిథ్యం ఇవ్వవచ్చు. బరోడా ఇటీవల కోటంబి స్టేడియంలో అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలను కల్పించింది. ఆ తర్వాత ఈ మైదానంలో భారత్, వెస్టిండీస్ మహిళల జట్లు 3 వన్డే మ్యాచ్‌లు ఆడింది. ఇది కాకుండా, సీనియర్ మహిళల టీ20 టోర్నమెంట్‌లో చాలా మ్యాచ్‌లు కూడా ఈ మైదానంలో జరిగాయి. కొన్ని రంజీ ట్రోఫీ మ్యాచ్‌లు కూడా జరిగాయి. ఇప్పుడు భారత దేశవాళీ వన్డే టోర్నమెంట్ విజయ్ హజారే ట్రోఫీ కొన్ని నాకౌట్ మ్యాచ్‌లు కూడా ఆతిథ్యం ఇచ్చింది. కొత్త సౌకర్యాలను పరీక్షించడానికి, విజయ్ హజారే ట్రోఫీ సెమీ-ఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లను కూడా బరోడాలో నిర్వహించవచ్చు. అందుకే ఇప్పుడు బీసీసీఐ దీన్ని డబ్ల్యూపీఎల్ వేదికగా ఎంపిక చేసింది. డబ్ల్యూపీఎల్ 2025లో, టోర్నమెంట్‌లోని 5 జట్లు ఛాంపియన్‌లు కావాలనే ఉద్దేశ్యంతో ప్రవేశిస్తాయి. గత ఛాంపియన్‌గా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఉంది. బెంగళూరు తన టైటిల్‌ను తిరిగి పొందాలనుకుంటున్నది. అయితే, ఇతర జట్లు ఈ టైటిల్‌ను గెలుచుకోవాలనుకుంటున్నాయి.



# తొలి మ్యాచ్‌కు హార్దిక్ పాండ్యా దూరం

## గత సీజన్‌లో స్లో ఓవరేట్ కారణంగా బెంచ్‌కే పరిమితం

ఐపీఎల్ 2025 సీజన్ ప్రారంభానికి ముందే ముంబై ఇండియన్స్‌కు బిగ్ షాక్ తగిలింది. ఆ జట్టు తొలి మ్యాచ్‌కు కెప్టెన్ హార్దిక్ పాండ్యా దూరంగా ఉండనున్నాడు. అప్‌కమింగ్ సీజన్‌లో తమ సారథిగా హార్దిక్ పాండ్యానే కొనసాగుతాడని ఇప్పటికే ముంబై ఇండియన్స్ మేనేజ్‌మెంట్ స్పష్టం చేసిన విషయం తెలిసిందే.



మార్చి 13 నుంచి ఐపీఎల్ 2025 సీజన్ ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయి. అయితే ఐపీఎల్ ఓవర్ రేట్ రూల్స్ ప్రకారం ముంబై ఇండియన్స్ తొలి మ్యాచ్‌కు హార్దిక్ పాండ్యా దూరం కానున్నాడు. గత సీజన్(ఐపీఎల్ 2024)లో ముంబై ఇండియన్స్ సారథిగా హార్దిక్ పాండ్యా వరుసగా మూడు సార్లు స్లో ఓవరేట్‌కు గురయ్యాడు. నిర్ణీత సమయంలో తమ జట్టు ఓవర్లను పూర్తి చేయలేకపోయాడు. దాంతో అతనిపై ఓ మ్యాచ్ ఆడకుండా నిషేధం పడింది. స్లో ఓవర్ రేట్ విషయంలో ఆటగాళ్లు సీరియస్‌గా ఉండటం లేదని గ్రహించిన ఐపీఎల్ నిర్వాహకులు కఠిన నిబంధనలు తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. మొదటి సారి స్లో ఓవర్‌రేట్‌కు గురైతే కెప్టెన్ మ్యాచ్ ఫీజులో 12 లక్షలు కోత విధిస్తారు. రెండో సారి ఇదే తప్పిదం రిపీట్ అయితే రూ. 24 లక్షలు, మూడో సారి రిపీట్ అయితే రూ. 30 లక్షల మ్యాచ్ ఫీజు కోతతో పాటు ఓ మ్యాచ్ ఆడకుండా నిషేధం విధిస్తారు. అయితే హార్దిక్ పాండ్యా గత సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో మూడోసారి స్లో ఓవర్ రేట్‌కు కారణమయ్యాడు. దాంతో అతను అప్‌కమింగ్ సీజన్ తొలి మ్యాచ్ ఆడకుండా నిషేధం పడింది. ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు హార్దిక్ పాండ్యాను ముంబై ఇండియన్స్ రిటైన్ చేసుకున్న సంగతి తెలిసిందే. అతనితో పాటు రోహిత్ శర్మ, జస్‌ప్రీత్ బుమ్రా, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మలను ముంబై అంటిపెట్టుకుంది. ఈ కోర్ టీమ్‌కు తగ్గట్లుగా వేలంలో ఆటగాళ్లను కొనుగోలు చేసింది. పేపర్‌పై ముంబై ఇండియన్స్ చాలా బలంగా కనిపిస్తోంది. తొలి మ్యాచ్‌కు హార్దిక్ పాండ్యా దూరంకానున్న నేపథ్యంలో ముంబై ఇండియన్స్ తాత్కలిక కెప్టెన్‌గా ఎవరు బాధ్యతలు చేపడుతారనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. హార్దిక్ గైర్హాజరీలో టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ సారథ్య బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. ఐపీఎల్ 2023 సీజన్‌లో రోహిత్ శర్మ డిప్యూటీగా సూర్యకుమార్ యాదవ్ ముంబై ఇండియన్స్‌ను నడిపించాడు. ఆ మ్యాచ్‌లో రోహిత్ ఇంపాక్ట్ ప్లేయర్‌గా బరిలోకి దిగాడు. జస్‌ప్రీత్ బుమ్రా మాత్రం ఇప్పటి వరకు ముంబై ఇండియన్స్‌కు సారథ్యం వహించలేదు.

# ఇంగ్లండ్‌తో సిరీస్‌కు రోహిత్ శర్మకు విశ్రాంతి!!

గిల్‌కు కెప్టెన్ బాధ్యతలు అప్పగించే అవకాశం

ఆస్ట్రేలియాలో ఘోర పరాజయాన్ని మరచిపోయిన టీమిండియా ఇప్పుడు స్వదేశంలో ఇంగ్లండ్‌తో జరిగే సిరీస్‌పై కన్నేసింది. జనవరి 22 నుంచి ఇరు జట్ల మధ్య 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్ జరగనుంది. ఆ తర్వాత ఫిబ్రవరి 6 నుంచి మూడు వన్డేల సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సమయంలో జరిగే వన్డే సిరీస్‌లో రోహిత్ శర్మ భాగం కావడం లేదని, ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు అతనికి విశ్రాంతి ఇవ్వవచ్చని కొన్ని నివేదికలు పేర్కొంటున్నాయి. అయితే, రోహిత్ శర్మ ఆడకపోతే వన్డే జట్టుకు కెప్టెన్‌గా ఎవరు వ్యవహరిస్తారనేది అతిపెద్ద ప్రశ్నగా మారింది. ఛాంపియన్స్ ట్రోఫీకి జట్టును ప్రకటించేందుకు జనవరి 12వ తేదీని ఐసీసీ డెడ్‌లైన్‌గా నిర్ణయించింది. ఇలాంటి పరిస్థితుల్లో ఇంగ్లండ్ సిరీస్‌తో పాటు ఛాంపియన్స్ ట్రోఫీకి కూడా బీసీసీఐ జట్టును ప్రకటించవచ్చు. ఛాంపియన్స్ ట్రోఫీలో రోహిత్ ఆడడం ఖాయం. కానీ, ఇంగ్లండ్‌తో జరిగే వన్డే సిరీస్‌లో మాత్రం అతను పాల్గొనడం ఖాయం. ఇటువంటి పరిస్థితిలో, రోహిత్ ఈ సిరీస్‌లో ఆడకపోతే, కెప్టెన్సీకి శుభ్‌మన్ గిల్ అతిపెద్ద పోటీదారుగా మారబోతున్నాడు. ఎందుకంటే, ఈ సిరీస్‌లో జస్ప్రీత్ బుమ్రాకు కూడా విశ్రాంతి ఇవ్వడం దాదాపు ఖాయం.

టీ20 ప్రపంచ కప్ 2024 తర్వాత జింబాబ్వే పర్యటనలో టీ20 జట్టుకు శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఆ తరువాత, అతను శ్రీలంక పర్యటనలో టీ20, వన్డే జట్టుకు వైస్ కెప్టెన్‌గా నియమితుడయ్యాడు. సాధారణంగా, కెప్టెన్ ఆడనప్పుడు, వైస్ కెప్టెన్‌కు జట్టు కమాండ్ ఇవ్వనున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో



ఇంగ్లండ్‌తో జరిగే వన్డే సిరీస్‌లో కెప్టెన్ రేసులో శుభ్‌మన్ గిల్ ముందు వరుసలో ఉండబోతున్నాడు. గౌతమ్ గంభీర్ కోచ్ అయిన తర్వాతే శుభ్‌మన్ గిల్‌కు వైస్ కెప్టెన్ బాధ్యతలు అప్పగించారు. శుభ్‌మన్ గిల్‌తో పాటు హార్దిక్ పాండ్యా కూడా కెప్టెన్సీకి పెద్ద పోటీదారు. ఛాంపియన్స్ ట్రోఫీని దృష్టిలో ఉంచుకుని ఇంగ్లండ్ సిరీస్ నుండే వన్డేల్లో పునరాగమనం చేస్తాడని విశ్వసిస్తోంది. ఇటువంటి పరిస్థితిలో, అతనికి కెప్టెన్సీ బాధ్యత కూడా ఇవ్వవచ్చు. హార్దిక్ పాండ్యాకు కెప్టెన్సీ అనుభవం చాలా ఉంది. 2022 టీ20 ప్రపంచకప్ నుంచి టీ20 జట్టు కమాండ్‌ని నిర్వహిస్తున్నాడు. అయితే, తాజాగా సూర్యకుమార్ యాదవ్‌ను టీ20కి కెప్టెన్‌గా నియమించారు. అయితే, సూర్య వన్డే జట్టులో భాగం కావడం లేదు. దీంతో పాండ్యాకు కూడా కెప్టెన్‌గా అవకాశం దక్కనుంది. మరోవైపు, కేఎల్ రాహుల్ కూడా కెప్టెన్సీకి పోటీదారు కావచ్చు. కానీ, అతను ఈ రేసులో గిల్, పాండ్యా కంటే చాలా వెనుకబడ్డాడని తెలుస్తోంది.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**